తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

### పక్కాగా ఎన్నికల ప్రవర్తనా

# నియమావళి అమలు

### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ సగిలి షన్మోహన్

చిత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త:

ఎన్నికల షెడ్యూల్ జారీ కావడంతో క్షేత్ర స్థాయిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సగిలి షన్మోహన్ జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్యలతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలై 48 గంటలు కావస్తున్నదని, ఎన్నికల కోడ్ అమలులో వున్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తూ ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో వున్న హోర్డింగ్‌లు, పోస్టర్లను తొలగించడం జరిగిందన్నారు. అలాగే ఎంసిసి మానిటరింగ్ యూనిట్, ఎలక్టోరల్, ఎపిక్ కార్డ్స్ మేనేజ్‌మెంట్ యూనిట్, పోలింగ్ స్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్, ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ యూనిట్, మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌లు వారి విధులను నిర్వర్తించడం జరుగుతున్నదన్నారు. ఈ బృందాలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి వారి విధులను నిర్వర్తించడం జరుగుందన్నారు. ఇందుకు సంబంధించి ఎదైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాస్కర్(బిఎస్‌పి), అట్లూరి శ్రీనివాసులు(బిజెపి), పరదేశి(కాంగ్రెస్), సురేంద్రకుమార్(తెలుగుదేశం)', ఉదయ్‌కుమార్(వైఎస్ఆర్‌సిపి) తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా పుష్పయాగం



శ్రీకాళహస్తిరూరల్, మార్చి 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పుష్పయాగాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. టిటిడి సారథ్యంలో నిర్వహిస్తున్న ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా సాగాయి. చివరి రోజు పుష్యయాగాన్ని ఏ ర్పాటు చేసారు. పుష్పాలను ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా తిరుపతి పరిసరాల నుంచి తెప్పించారు. గ్రామస్థులు సుమారు 300కిలోలు పుష్పాలను తెప్పించగా టిటిడి 200 కిలోలు అందించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు హాజరు కాగా భక్తిశ్రద్దలతో, కన్నుల పండువగా స్వామి అమ్మవార్లను పుష్పాల్లో ముంచెత్తారు. బ్రహ్మోత్సవాల స మయంలో తిరుమలను వెళ్ళలేని భక్తులు ఇటీవల తొండమాన్‌పురంలో వెలసిన వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. అంతేకాక పురావస్థు శాఖ కూడా ఈ ఆలయాన్ని పర్యాటక దర్శనీయ స్థానాల్లో పొందుపరచారు. దాంతో ప్రతి రోజూ ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఈ దివ్యక్షేత్రంలోని స్వామిని దర్శించుకుంటున్నారు. పుష్పయాగాన్ని డెప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, టెంపుల ఇన్స్ పెక్టర్ రవికుమార్‌రెడ్డి, అర్చకులు రమణస్వామి, జయస్వామి, గోపి స్వామి, కృష్ణస్వామి, శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు, గ్రామానికి చెందిన ఆధ్మాత్మిక వాదులు కందాటి శేఖర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, హరినాథ్‌రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి

### - కుప్పం జడ్పీటిసి ఎడిఎస్ శరవణ



కుప్పం, మార్చి 18 ప్రభాతవార్త

మండలంలోని మల్లానూరు ప ంచాయతీ పొన్నాంగూరుకు చెందిన తిరుమలేష్ అనే వ్యక్తితో తనకు ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించాలని కుప్పం జడ్పీటిసి ఎడిఎస్ శరవణ పేర్కొన్నారు. సోమవారం కుప్పంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొన్నాంగూరుకు చెందిన లేట్ వేణుగోపాలనాయుడు పేరిట సర్వే నెం 77లో 12.16 ఎకరాల భూమి ఉ ండేదన్నారు. ఈ భూమిపై అతని మొదటి భార్య జయలక్ష్మి, ఆమె కుమారుడు వెంకటపతిలు పాసు బుక్కులు పొంది ఉన్నారన్నారు. కాగా వెంకటపతిపై వేణుగోపాలనాయుడుకు రెండో భార్య జయమ్మ, ఆమెకు ఐదుమంది సంతానం ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో తాను, తన స్నేహితులు కలసి వేణుగోపాలనాయుడు కుటుంబీకులు తొమ్మిది మంది వద్ద నుంచి 10.8 ఎకరాల భూములు కొనుగోలు చేశామన్నారు. జయమ్మ కుమారుడు, యశోదల వద్ద రెండుభాగాలు కొనుగోలు చేయలేదన్నారు. అయితే వీరు కుప్పం కోర్టులో కేసు వేశారన్నారు. కాగా రెండు రోజుల క్రితం కుప్పం తహశీల్దార్ కార్యాలయం వద్ద తాను ఉండగా తిరుమలేష్ తనను చంపేస్తానని, నీ అంతు చూస్తానని చెప్పి బెదిరించారన్నారు. తాను పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## మరమగ్గ కార్మికులకు ఎనలేని ప్రోత్సాహం : రోజా

నగరి, మార్చి 18 ప్రభాతవార్త:



మరమగ్గ కార్మికులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని, ఆ సామాజికవర్గపు కోడలిగా తనవంతు బాధ్యతను నిర్వర్తించామని మంత్రి రోజా అన్నారు. సోమవారం మంత్రిరోజాను మరమగ్గ కార్మికులు కలిసి సత్కరించారు. తమకు అందిన బకాయి లకు సంబంధించిన రూ.3.32 నమూనాచెక్కును మంత్రి ద్వారా స్వీకరించారు. వారు మాట్లాడుతూ నగరి చరిత్రలో ప్రప్ర థమంగా ప్రభుత్వయూనిఫాం తయారీ ఆర్డరునగరి మరమగ్గ కార్మికులకు మంత్రి రోజా ఇప్పించారన్నారు. ఆమె కృషితో రూ.10.72 కోట్ల విలువగల 19.98 లక్షల మీటర్ల ప్రభుత్వ యూనిఫాం నేత ఆర్డర్లు నగరి మరమగ్గ కార్మికులకు అందిందన్నారు. కార్యక్రమంలో రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సెల్వమణి, నేత సామాజిక వర్గం నేతలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట

## రికార్డు స్థాయిలో అభిషేకాలు : రాహుకేతు పూజలు



శ్రీకాళహస్తి, మార్చి 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఎటు చూసినా భక్తుల వాహనాలతో నిండిపోయింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు హరనామస్మరణతో తరించారు. సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజని శివయ్య అభిషేక ప్రియుడు కాబట్టి భక్తులు ఆయనకు అభిషేకాలు జరిపించుకొనుటకు పోటీ పడ్డారు. మహాశివరాత్రి సందర్భంగా 13 రో జుల పాటు అభిషేకాల్లో భక్తులకు అవకాశం కల్పించలేదు. రెండు రో జులుగా అవకాశం కల్పించారు. దాంతో శివయ్యకు అభిషేకాలు జరిపించుటకు కరుణ పొందుటకు పోటీ పడ్డారు. రికార్డు స్థాయిలో స్వామి అమ్మవార్లకు అభిషేకాలు 206 జరిగాయి. అలాగే సాయంత్రం నిర్వహించే మహిమాన్విత ఏకాదశ రుద్రాభిషేకాలు 52 జరిగాయి. ఇక సోమవారం శనీశ్వరునికి కూడా 16 జరిగాయి. నిత్యకళ్యాణం 6 జరిగాయి. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4వేలు జరిగాయి. సోమవారం స్వామి అమ్మవార్లను 25వేల మంది దర్శించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన ప్రకటనలో తెలిపారు. ఇక ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు కూడా గణనీయంగా అమ్ముడుపోయాయి. 3200 ప్రత్యేక దర్శనం ట ఇక్కెట్లును భక్తులు కొనుగోలు చేసి దర్శించుకున్నారు.

**ప్రత్యేక పర్యవేక్షణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వేసవి కాలం వస్తుందంటే భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు పూర్తి అయితే ఇక ఆలయాలకు భక్తుల వరద ప్రారంభమౌతుంది. సోమవారం వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ ఇఓ ఎస్‌వి.నాగేశ్వరరావు పర్యవేక్షించారు. టెంపుల్ ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు సుదర్శనం నాయుడు, హరియాదవ్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.

### ప్రిసైడింగ్ అధికారులు

## పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ షా

తిరుపతి కార్పొరేషన్, మార్చి 18, ప్రభాతవార్త



ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో త్వరలో లోక్ సభ, శాసన సభ 2024 సార్వత్రిక ఎన్నికలు జరగనున్నవని, పోలింగ్ ప్రక్రియపై అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల విధులు కేటాయించబడిన ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్థవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ షా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో త్వరలో లోక్ సభ, శాసన సభ 2024 సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియపై అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు, కొంత మంది ప్రిసైడింగ్ అధికారులకు తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి స్వయంగా శిక్షణ ఇచ్చి పలు సందేహాల నివృత్తి చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్థవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని, ఎన్నికల నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు, ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని తెలిపారు. పొరపాటు జరిగిన తరువాత సరిదిద్దుకోవడం కంటే ముందుగానే పూర్తిగా అర్థం చేసుకుని పొరపాట్లను జరగకుండా చూడడమే ఎన్నికల పోలింగ్ విధుల్లో అతి ప్రధానమైన బాధ్యతగా కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా లోటుపాట్లు లేకుండా

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన!

### ఎమ్మెల్యే చిత్రపటం ఉన్న విద్యాసామాగ్రితో పరీక్షకు విద్యార్థులు హాజరు



వి.కోట, మార్చి 18, ప్రభాతవార్త:

10వ తరగతి పరీక్షలకు సోమవారం ప్రారంభం కాగా మండలంలోని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి హాజరు కావడం జరిగింది. ప్రతి విద్యార్థి చేతులో ఎమ్మెల్యే డా.వెంకటేగౌడా చిత్రం ముద్రించిన విద్యాసామాగ్రిలు దర్శనమిచ్చారు. ప్రతి ఏటా విద్యార్థులకు ఎమ్మెల్యే చిత్రపటం ముద్రించిన విద్యాసామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వి.కోట మండలంలో విద్యార్థులు ఎమ్మెల్యే చిత్రపటం ఉన్న విద్యాసామాగ్రి తీసుకుని పరీక్షలకు హాజరు కావడం వాటిని సిబ్బంది అనుమతించడం మండలంలో తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై పలువురు సిబ్బందిని ప్రశ్నించినప్పటికి వారు సమాధానం ఇవ్వకపోవడంతో విలేకరులు పలమనేరు ఆర్డిఓ, ఆర్ఓను వివరణ కోరగా ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని ఈ చర్య ఎన్నికల కోడ్ ఉల్లంఘనగా నిర్ధారిస్తే తగు చర్యలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నేటి నుండి విద్యార్థులు ఎమ్మెల్యే చిత్రపటం ముద్రించిన విద్యాసామాగ్రిని తీసుకురాకూడదని, వాటిని అనుమతించరాదని సమందిత విద్యాశాఖ అధికారులకు ఆర్ఓ ఆదేశాలను జారీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైకాపా ఎంపిపి విలేకరులను చరవాణి ద్వారా బెదిరింపులకు పాల్పడడం గమనార్హం.

## కలసికట్టుగా పనిచేస్తే విజయం తథ్యం

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వెంకటగిరి టౌన్, మార్చి 18, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని మంత్రి, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక ఎన్‌జేఆర్ భవనంలో నియోజకవర్గస్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ చిన్నపాటి విభేదాలుంటే పక్కన పెట్టి పనిచేయాలని కోరారు. అధికారంలో పార్టీఉన్నప్పుడువిభేదాలుఉంటాయని చెప్పారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన వైసిపిని ఏమి చేయలేవని తెలిపారు. కుప్పంలో కూడా చంద్రబాబు నాయుడు ఓటమి తప్పదన్నారు. తిరుపతి ఎంపి గురుమూర్తి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయ దుందుభి మోగిస్తుందన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక చంద్రబాబు నాయుడు మూడు పార్టీలతోపొత్తు పెట్టుకున్నారని చెప్పారు. వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 175 నియోజకవర్గాల్లో వైసిపీవిజయం సాధిస్తుందని ధీమావ్యక్తం చేశారు. సమావేశంలో ఎస్‌విబిసి ఛైర్మన్ సాయి కృష్ణ యాచేంద్ర, మాజీ జడ్పి ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్, జిల్లాగ్రంథాలయసంస్థ ఛైర్మన్ దొంతు శారద, జెసిఎస్‌కన్వీనర్లుశివశంకర్‌రెడ్డి, ఎంఆర్‌సి రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు కొడవలూరు ధనంజయరెడ్డి, ఛైర్‌పర్సన్ నక్క భానుప్రియ, కలువాయి జడ్పిటిసి అనిల్ కుమార్ రెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా చిత్తూరు

### - జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

చిత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త:

ఎన్నికల నిర్వహణలో చిత్తూరు నియోజకవర్గం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా వుండేలా అధికారులు విధులు నిర్వర్తించాలని జాయింట్ కలెక్టర్, ఆర్ఓ పి.శ్రీనివాసులు అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో సోమవారం ఆర్ఓ, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఎఆర్ఓ, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, డిఎస్పీ, లా అండ్ ఆర్డర్ నోడల్ ఆఫీసర్ రాజగోపాల్‌రెడ్డిలతో కలిసి చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి టీమ్స్ నోడల్ ఆఫీసర్లు, వారి సహాయ సిబ్బంది ఎన్నికల్లో నిర్వహించాల్సిన బాధ్యతల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెసి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఎన్నికల కమీషన్ ఆదేశాలు, ఎన్నికల నియమావళి వందకు వంద శాతం పాటించి ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలన్నారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి టీమ్స్ రోజు వారీ రిపోర్టులు రోజుకు రెండు సార్లు నియోజకవర్గ ఎంసిసి నోడల్ అధికారికి పంపాలన్నారు. నియోజకవర్గ లా అండ్ అర్డర్‌కు సంబంధించి డిఎస్పీతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు ముందుగానే డిఎస్పీ నుండి పర్మిషన్ పొందాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించి ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రింటింగ్ చేస్తే సంబంధిత ప్రింటర్ పేరు, ఎన్ని కాపీలు వేసి యున్నారని పూర్తి వివరాల రిపోర్టును పంపించాలన్నారు. ఆర్టికల్స్, మద్యం, డబ్బులు సీజ్ చేసిన వెంటనే ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా కాల్ సెంటర్ ఆర్ఓ నుండి వ్చే ఫిర్యాదులను వంద నిముషాల్లో పరిశీలించి నివేదికను జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. ఈ సమావేశంలో ఏఇఆర్ఓలు, వివిధ రకాల టీమ్స్ నోడ్ అఫీసర్లు, సహాయక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు సత్వరం తొలగింపు

- జాయింట్ కలెక్టర్, చిత్తూరు రిటర్నింగ్ ఆఫీసర్ పి.శ్రీనివాసులు

వార్డు సచివాలయాల పరిధిలో రాజకీయ పార్టీల నాయకుల బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లను సత్వరం తొలగించాలని జాయింట్ కలెక్టర్, చిత్తూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఎఆర్ఓ, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణతో కలిసి వార్డు సచివాలయ సిబ్బందితో ఎన్నికల నిర్వహణలో సచివాలయ సిబ్బంది చేయాల్సి న, చేయకూడని పనులకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెసి మాట్లాడుతూ వార్డు సచివాలయ పరిధిల్లో ఇప్పటికే రాజకీయ పార్టీ నాయకుల పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించడం జరిగిందని, ఎదైనా వుంటే పరిశీలించి సత్వరం తొలగించాలని ఆదేశించారు. ప్రైవేటు వ్యక్తులకు సంబంధించి ఎదైనా వుంటే వారికి 24 గంటల్లోపు తొలగించాలని నోటీసులు జారీ చేయాలన్నారు. సచివాలయాల పరిధిలో ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు, ఆర్‌పిలు, రేషన్ షాపు డీలర్లు ప్రభుత్వం నుండి ఆదాయం పొందుతున్నారని, వీరెవ్వరు రాజకీయ పార్టీల ప్రచారాలు, సమావేశాలకు వెళ్ళరాదని స్పష్టం చేశారు. వాలంటీర్లు ఎవరైనా ప్రచారానికి వెళ్తే ఇందుకు సంబంధించిన ఫోటోలు తీసి సచివాలయ సిబ్బంది ఆర్ఓకు పంపాలన్నారు. సచివాలయ సిబ్బంది ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని, ఎదైనా సమస్యలు వుంటే ఆర్ఓ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల్లో తెలిసి ఎవరైనా తప్పు చేస్తే వారిని సత్వరం సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



## ఎన్నికల కోడ్ అమలుపై నిరంతరం పర్యవేక్షణ

### - కమీషనర్ డాక్టర్ జె.అరుణ

చిత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త:

నగర పరిధిలో ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలని, ఎన్నికల కోడ్ ఎక్కడ ఉల్లంఘించకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎఆర్ఓ, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు.ఎన్నికల కోడ్ అమలుపై కమీషనర్ సోమ వారం నగరపరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభు త్వ భవనాలు, బస్టాండ్,రైల్వేస్టేషన్ ప్రాంగణాల్లో కమీషనర్ తనిఖీలు నిర్వహించి రాజకీయపరమైన బ్యానర్లు, పోస్టర్లను తొలగింపజేశారు. నగర పరిధిలో ఎక్కడా రాజకీయపరమైన బ్యానర్లు వుండరాదని అధికారులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి రామకృష్ణుడు, ఇన్‌ఛార్జీ ఎంహెచ్ఓ చిన్నయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

చౌడేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఉన్నతపాఠశాల ఆవరణంలోని రెండు కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. కేంద్రాల్లో వారికి అవసరమై య్యే మౌలిక వసతులను సమకూర్చారు. చౌడేపల్లి, చారాల, పుదిపట్ల, మర్రిమాకు లపల్లి, మేకలచిన్నేపల్లి, కాటిపేరి, పరికిదొన, దాదేపల్లి, విజయవాణి పాఠశాలలకు చెందిన విద్యార్థులు చౌడేపల్లి ఉన్నతపాఠశాలలోని ఎ, బి కేంద్రాల్లో 506మందివిద్యార్థులుహాజరు కావాల్సి వుండగాపరీక్షలు ఎ కేంద్రంలో 14మంది, బి కేంద్రంలో ఇద్దరు గైర్హజరైనట్లు అధికారులు తెలిపారు.ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి బందోబస్తు ఏర్పాట్లు చేసారు.

## టెన్త్ పరీక్షలు ప్రశాంతం

పాలసముద్రం, మార్చి 18 ప్రభాతవార్త:

మండలంలో మొదటి రోజు టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలకు 166 మంది విద్యార్థులు హాజరు కావాల్సి వుండగా అందరూ హాజరయ్యారు. పరీక్షలను పకడ్బందీగానిర్వహించడానికి పరీక్షా కేంద్రం పరిసరాల్లో ఎస్ఐ భారతి ఆధ్వర్యంలో పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

## అభివృద్ధి..సంక్షేమం సిఎం జగన్‌కే సాధ్యం

### - ఎమ్మెల్సీ,జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్



కుప్పం, మార్చి 18 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమ పథకాలు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని,కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్సీ,జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు.సోమవారం మున్సిపల్ పరిధి వడ్డిపల్లిలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్‌తో కలసి ఆయన గడగడపకు కార్యక్రమం చేపట్టారు. కుప్పంలో ఐదేళ్ల కాలంలో నేరుగా ప్రజలకు 1400కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల్లో లబ్ధి కలిగించామన్నారు. గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బికెలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటుచేయించామ న్నారు. అవసరమైన చోట్ల బిటి, సిసి రోడ్లు నిర్మించామన్నారు. కుప్పం ప్రజలు తన బిడ్డగా భావించి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగరాజు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

**శాంతిపురం :** మండలంలోని దండికుప్పంలో ఎమ్మెల్సీ భరత్ ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను బిడ్డలా ఆదరించి గెలిపించాలని కోరారు. సిఎం జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో మాజీ రెస్కో ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, జడ్పీటిసి శ్రీనివాసులు, జనార్ధనరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులుసేవాకార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి

### - కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్

కుప్పంరూరల్, మార్చి 18 ప్రభాతవార్త

విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చ ందం గ్రామంలో కెఇసి విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవలో పాలు పంచుకోవాలన్నారు. చిన్నతనం నుంచే సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. సర ్పంచ్ కుమారస్వామి మాట్లాడుతూ కెఇసి విద్యార్థులు తమ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు. కొత్తిండ్లు ఆలయ ఛైర్మన్ షణ్ముగం మాట్లాడుతూ ఈ శిబిరం విజయవంతం కావాలని, గ్రామస్తులు పూర్తి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో సిఇఒ సాగర్‌రాజ్, ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా॥ భాస్కరన్, ఎన్ఎస్ఎస్ అధికారులు మాధవన్, గంగాధరం, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్ :

## నడిగడ్డ వద్ద ఎలక్ట్రిక్ స్కూటర్ దగ్ధం

సదుం,మార్చి18ప్రభాతవార్త

మండల పరిధిలో ఎలక్ట్రిక్ స్కూటర్ దగ్గమైన ఘటన జరిగింది. చెరకువారి పల్లె గ్రామానికి చెందిన సతీష్‌రెడ్డి,తనభార్యతో కలిసిపనుల కోసం సదుంకు వచ్చారు. పనులుచూసుకుని తిరిగిచెరకువారిపల్లెకు బయలుదేరగా మార్గమధ్యంలో నడిగడ్డ గ్రామం వద్దకు రాగానే స్కూటర్‌లో పొగలు రావడం చూసి పక్కన ఆపారు. అందరు చూసు ్తండగానే మంటలు పెరిగి పూర్తిగా కాలిపోయింది.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యకర సమాజం

కల్లూరు,మార్చి18ప్రభాతవార్త

పౌష్టికాహారంతీసుకోవడంతోనే ఆరోగ్యకర సమాజం నిర్మాణం అవుతుందని ఐసీ డీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మిఅన్నారు. సోమవారం పులిచెర్ల వెలుగు కార్యాల యంలో పౌష్టికాహార పక్షోత్స వాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూపకృతిసిద్ధంగా లభించేఆకుకూరలు,కూరగాయలు, పండ్లు, నవధాన్యా లతో తయారు చేసిన వంటకాలుతినడంమంచిదన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, వెలుగు ఏపీఎం మధుసూధన్, సీసీలు తేజ, వసంత, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు

రొంపిచెర్ల మార్చి18ప్రభాతవార్త

సోమవారం ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు రొంపిచెర్లలో ప్రశాంతంగా జరిగాయి. రొంపిచెర్ల బాలుర,బలికల ఉన్నత పాఠశాలల్లోని పరీక్ష కేంద్రాలలో 304 మంది విద్యార్థులకుగాను 294 మంది హాజరయ్యారని డిపార్టుమెంటల్ అదికారులు వెంకటరమణారెడ్డి,మంజువాణి తెలిపారు.ఎస్.ఐ సుకుమార్ పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

## చల్లా పర్యటనలను విజయవంతం చేయండి

పుంగనూరు,మార్చి 18 ప్రభాతవార్త :

గురువారం నుంచి పుంగనూరులో జరిగే తెలుగుదేశంఅభ్యర్థి చల్లా రామ చంద్రారెడ్డి పర్యటలను విజయవంతంచేయాలని దేశం నాయకుడు,మాజీ కౌన్సి లర్ దేశాది ప్రకాష్ కోరారు. సోమవారం మధ్యాహ్నం పట్టణంలో తెలుగుదేశం కార్యకర్తల సమావేశంజరిగింది. ఇప్పటివరకు మండలాలలో పర్యటనలు నిర్వ హించినఅభ్యర్థిచల్లాబాబుగురువారంనుంచిపట్టణంలోపర్యటిస్తారన్నారు.

## ఎనలేని అభివృద్ధి అందించాం -ఛైర్మన్ అలీంబాషా

పుంగనూరు,మార్చి 18 ప్రభాతవార్త :



పట్టణం ఏర్పడినప్పటినుంచి ఇప్పటి దాకా ఎవరూ చూడని అభివృద్ధి కార్యక్ర మాలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపి మిధున్‌రెడ్డిలు అందించారని మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా అన్నారు. సోమవారం ఉదయం నుంచి పట్టణంలో ఆయన అధ్వర్యంలో పలు ప్రాంతాలలో మైనార్టీ విభాగం నాయకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఛైర్మన్ అలీంబాషా ప్రజలను నేరుగా కలుసుకుని కరపత్రాలనుపంచారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు ఫకృద్దీన్‌షరీఫ్, అమ్ముకుట్టితో పాటూ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ పక్షాలు ఎన్నికల నియమావళి పాటించాలి

### - కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు

కుప్పంరూరల్, మార్చి 18 ప్రభాతవార్త

రాజకీయ పక్షాలు ఎన్నికల నియమావళి పాటించాలని కుప్పం ఆర్డీఓ, రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కుప్పం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసే సమయంలో తగు ఆధారాలు సమర్పిస్తే వాటిని ఉన్నతాధికారులకు పంపి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కుప్పం మున్సిపాలిటీలో ఓ వాలంటీర్‌పై ఫిర్యాదు రాగా నోటీసులు జారీ చేసినట్లు కమీషనర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. విచారించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. కాగా వైకాపా పార్టీ తరపున సమావేశాలకు హాజరవుతున్న ఎమ్మెల్సీ భరత్ పిఎ మురుగేష్ ప్రభుత్వ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని ఆయన రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడంపై తెదేపా తరపున దేశం నేత చలపతి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఆర్డీఓ ఈ విషయంగా విచారణకు అధికారులను ఆదేశించారు. వాస్తవమని తేలితే తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పక్షాలు పూర్తిగా తమవంతు సహకారం అందించాలని ఆర్డీఓ కోరారు. సమావేశంలో తహశీల్దార్ హరికుమార్, రాజకీయ పక్షాల నేతలు శివశంకర్, కేశవరాజు, చలపతి, మురుగేష్ పాల్గొన్నారు. కాగా ఈవిషయంగా ఎపిఓ గుణశేఖర్ మాట్లాడుతూ మురుగేష్ కుప్పంలో టిఏగా పనిచేస్తున్నారని డెప్యుటేషన్‌పై ఎమ్మెల్సీ వద్ద పిఏగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఏపిపిఎస్సీలో అన్హారులకు పోస్టింగులు

### - తెలుగుయువత ఆరోపణ

చిత్తూరురూరల్, మార్చి 18 ప్రభాతవార్త:



ఏపిపిఎస్సీ గ్రూపు 1,2 పోస్టుల భర్తీలో అనర్హులకు పోస్టింగులు ఇవ్వడంతో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధికారపార్టీకి పునరావాస కేంద్రంగా మారి పోయిందని తెలుగుయువతరాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్‌కుమార్ ఆరోపించారు. సోమవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలో వున్న సమయంలో ఏపిపిఎస్సీ ద్వారా 162 గ్రూపు 1, గ్రూపు 2 పోస్టులభర్తీ కోసం అప్పటిప్రభుత్వం 27/2018 నోటిఫికేషన్ విడుదల చేయగా వైకాపా ప్రభుత్వంలో ఏపిపిఎస్సీ పాలకమండలి పోస్టుల భర్తీలో చేతివాటం ప్రద ర్శించి అనర్హులకు పోస్టింగులు ఇచ్చారన్నారు.దీనిపై టిడిపి ఇదివరకే హైకోర్టులో కేసు దాఖలు చేసిందన్నారు. కేసు కోర్టులో నడుస్తుండగానే ద్వారా దొడ్డిదారిన ఉద్యోగాలు పొందిన అధికారులను నేడు ఎన్నికలవిధులకు నియమించడం ఎంత వరకుసమంజసమన్నారు.రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి స్పందించి సంబంధిత నోటిఫికేషన్‌లో ఎంపికైన అధికారుల వివరాలను గవర్నర్‌కు నివేదించి వారిని ఎన్నికల విధుల నుంచితొలగించాలని డిమాండ్‌చేసారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేంద్రకుమార్,రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లాపార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, టౌన్‌బ్యాంక్ మాజీ డైరెక్టరు కాంద్ర రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాగళం విజయవంతం హర్షణీయం**

తెలుగుదేశం, జనసేన,బిజెపిలకూటమి ఆదివారం చిలకలూరిపేటలో నిర్వ హించిన ప్రజాగళం సభ విజయవంతం కావడం హర్షణీయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్రకుమార్ అన్నారు.సార్వత్రిక ఎన్నికల అనంతరం కూటమి రాజకీయం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## తలకోన నీటితో సస్యశ్యామలం

యర్రావారిపాలెం,మార్చి18ప్రభాతవార్త

తలకోన నీటిని చెరువులకు మళ్లించడం వల్ల ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని తలకోన నీటిసాధన కమిటీ గౌరవాధ్యక్షుడు కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారంఎర్రావారిపాలెంలోని అంబేద్కర్ విగ్రహంఎదుట తలకోన నీటి సాధన కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ తలకోన అడవులలోపడుతున్న వర్షపునీరు భాకరాపేట నుంచి ఎల్ల మంద దాకా కొన్ని వందల సెలఏళ్ల రూపంలోప్రవహిస్తున్నాయన్నారు. ఈనీటిని నిలిపిఎర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు,రొంపిచెర్లమండలాల్లోనిచెరువున్నిటికి నింపితే ఈప్రాంతం మొత్తం సస్యశ్యామలం అవుతుందన్నారు. సమావేశంలో సమాచార హక్కుల వేదిక కన్వీనర్ మురగారెడ్డి, నీటి సాధన కమిటీ నాయకులు పాటూరి రెడ్డెప్ప,కాల్వపల్లెఅంజయ్య,ఈశ్వరయ్య,సుబ్రమణ్యం, బాలకృష్ణయ్య, నాగముని, రమణారెడ్డి, మునిరెడ్డి , చంద్రా,శిద్దయ్య, రమేష్‌లు పాల్గొన్నారు,.

## కర్నాటక అక్రమంగా మద్యం పట్టివేత

పలమనేరు,మార్చి 18,ప్రభాతవార్త:

బైరెడ్డిపల్లెలో సోమవారం కర్నాటక రాష్ట్రం నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పోలీసులు సీజ్ చేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ బైరెడ్డిపల్లెలో ఎన్నికల క్రమంలో చేపడుతున్న వాహనాల తనిఖీలలో భాగంగా దేవదొడ్డి గ్రామం తీర్థం వద్ద వాహనాలను తనిఖీ చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ క్రమంలో ఓ కారు అనుమానాస్పదంగా రావడంతో వాహనాన్ని తనిఖీ చేయగా గంగవరం మండలానికి సరమట్లపల్లెకు చెందిన చెన్నారెడ్డి(29) రూ.76,819 విలువ చేసే 1920 టెట్రా ప్యాకెట్లను తరలిస్తునట్లు గుర్తించి ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు.

## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

పలమనేరు,మార్చి 18,ప్రభాతవార్త:

10వ తరగతి విద్యార్థి మొదటి రోజు పరీక్షలకు హాజరై ఇంటికి తిరిగి వచ్చి స్నేహితులతో కలసి ఈతకు వెళ్లి మృత్యవాతపడిన సంఘటన బైరెడ్డిపల్లె మండలంలో సోమవారం చోటు చేసుకుంది.బైరెడ్డిపల్లె మండలం గడ్దూరు గ్రామానికి చెందిన జయప్ప గారి కుమారుడు మహేష్(16) 10వతరగతి పరీక్షకు హాజరై ఇంటికి వచ్చి తన స్నేహితులతో కలసి సమీపంలోని చెరువులో ఈతకు వెళ్లడం జరిగింది.చెరువులోకి వెళ్లిన మహేష్ ఎంతసేపటికి తిరిగి రాకపోవ స్నేహితులు స్థానికులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలానికి చేరుకుని మహేష్‌ను గాలించగా అప్పటికే మహేష్ మృతి చెందడం జరిగింది.మృతదేహాని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## మా భూములకు పట్టాలివ్వండి

### పెట్లూరు గ్రామ ఎస్సీ,ఎస్టీలు

గూడూరు, మార్చి 18, ప్రభాతవార్త

తమ భూములకు పట్టాలివ్వాలని వెంకటగిరి మండలం పెట్లూరు గ్రామఎస్సీ, ఎస్టీలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కిరణ్ కుమార్‌కు సిపిఎం నాయకులతో కలిసి అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వెంకటగిరి మండలంలోని పెట్లూరుకు చెందినఎస్సీ, ఎస్టీలు గ్రామపరిధిలోని సర్వేనెంబర్ 1-2, 12-1, 150-14, 196, 23లలో ప్రభుత్వ భూములను 190 కుటుంబాలు 2 ఎకరాలు చొప్పున స్వాధీనం చేసుకుని సాగు చేసుకుంటున్నామని,రెవెన్యూరికార్డుల ప్రకారం గ్రామపోరంబోకు భూమి అనా ధీనం భూమిగాని చెరువు కాలువ పొరంబోకుభూమిగా ఉందన్నారు. ఫారెస్టు అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు. గతంలో పలుమార్లు అధికారులకు అర్జీలు ఇచ్చిన ఇప్పటి వరకు న్యాయం జరగలేదన్నారు.వారి వెంట సిపిఎం నాయకులు సురేష్, అడపాల ప్రసాద్, బి. చంద్రయ్య, రమణయ్య, రాజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గేట్‌లో ఎన్‌బీకెఆర్ విద్యార్థులు సత్తా



కోట,మార్చి 18 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేర్, ఐఎస్‌టిలో మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు 2024లో గేట్ పరీక్షలకు హాజరై తమ సత్తా చాటారు. ఆమేరకు గేట్‌లో అర్హత సాధించిన విద్యార్థులను సోమవారం కళాశాల డైరెక్టర్,డాక్టర్.వి.విజయకుమార్ రెడ్డి మెకానికల్ విభాగాధిపతి డా.సిహెచ్. విక్రమ్ కుమార్‌లు అభినందించారు. మెకానికల్ విద్యార్థులు కె.అశోక్, హర్షద్‌లు జాతీయ స్థాయిలో నిర్వహించిన గేట్ పరీక్షల్లో 484, 6425 ర్యాంకులు సాధించినట్లు డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. విక్రమ్‌కుమార్ మాట్లాడుతూ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా వారు ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు.

## కేజీబీవీ పాఠశాలల్లో అడ్మిషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానం

### ప్రిన్సిపాల్ ఎస్‌కె షాహినా భాను

వెంకటగిరి టౌన్, మార్చి 18, ప్రభాతవార్త

కస్తూరిభాగాంధీ పాఠశాలల్లో ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ బైపిసీలో చేరేందుకు ఆన్‌లైన్‌లోదరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్‌ఎస్‌కెషాహినా భాను తెలిపారు. 11.04.2024 తేది వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అనాథలు, బడి మానేసిన పిల్లలు, పేద ఎస్సీ,ఎస్టీ, బీసి, బీపీఎల్ వర్గాల బాలికలు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

గూడూరు, మార్చి 18, ప్రభాతవార్త

గూడూరులోని 7 పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి.సుమారు 1365 మంది విద్యార్థులుపరీక్షకు హాజరయ్యారు. మొదటి రోజు కావడంతో తమ పిల్లలను తీసుకుని తల్లిదండ్రులు పరీక్ష కేంద్రాల వద్దకు వచ్చి విడిచిపెట్టారు.

## పెద్దమొత్తాల లావాదేవీలు తెలియజేయాలి ...తహసిల్దార్

చిట్టమూరు మార్చి 18 ప్రభాతవార్త ;

రానున్న ఎన్నికల నేపథ్యంలో పెద్దఎత్తున కొనుగోలు లావాదేవీల నిర్వహించే వారి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలని చిట్టమూరు తహసిల్దార్ శ్రీనివాస్‌శర్మ సూచించారు.సోమవారం చిట్టమూరు మండలం తహసిల్దార్ కార్యాలయంలో బట్టల దుకాణాలు, సామియాన్లు,చికెన్ వ్యాపారస్తులు,మినరల్‌వాటర్ ప్లాంట్,మెస్‌లతోపాటు ప్రవేటు దుకాణదారులతో సమావేశం నిర్వహించారు.ఎన్నికల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల దుకాణాలను ఆసరాగా చేసుకొని నాయకులు పెద్దఎత్తున కొనుగోలుకు పాల్పడే అవకాశం ఉన్నందున, అలాంటివారి వివరాలు తెలియజేసి సహకరించాలన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలో ప్రత్యేక నిఘా ఉందన్న తహసిల్దార్ శర్మ దుకాణా దారులు అధికారులకు సహకరించి అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

## రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు

దొరవారిసత్రం మార్చి 18 ప్రభాతవార్త:

దొరవారిసత్రం మండలంలోని తల్లంపాడు సమీపంలో జాతీయ రహదారిపై మోటార్ సైకిల్‌బోల్తాపడి ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు.సేకరించిన సమాచ్చారం మెరకు వివరాలిలా ఉన్నాయి.సూళ్ళూరుపేటకు చెందిన వినయ్‌కుమార్,రవిలు కలిసి నాయుడుపేటకు వచ్చి పనులు పూర్తిచేసుకొని తిరిగి సూళ్ళూరుపేటకు వెళుతుండగా మార్గమధ్యలో దొరవారిసత్రం మండలం తల్లంపాడు వద్దకు వచ్చేసరికి ముందుగా వెళుతున్న లారీని క్రాస్‌చేయబోయి ప్రమాదవశాత్తు మోటార్‌సైకిల్ అదుపుతప్పి బోల్తాపడింది.దీంతో మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్న వినయ్‌కుమార్,రవిలు తీవ్రంగా గాయపడ్డారు,స్థానికులు గుర్తించి 108సహాయంతో చికిత్సనిమిత్తం సూళ్ళూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.దొరవారిసత్రం పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైకాపా నేత పాపారెడ్డిని పరామర్శించిన పేర్నేటి

వాకాడు, మార్చి 18, ప్రభాతవార్త

ఏఎంసి మాజీ ఛైర్మన్, వైకాపా నాయకుడు పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి తండ్రి పాపారెడ్డి సుబ్రమణ్యం రెడ్డి స్వర్గస్తులైనారు. సోమవారం వైకాపా రాష్ట్ర కార్యదర్శి పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి దంపతులు వాకాడు పంచాయితీ పరిధిలోని గొల్లపాలెంలో ఉన్న గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఓదార్చి, మనోధైర్యం నింపారు. ఆయనను పరామర్శించిన వారిలో నెల్లూరు జిల్లా మాజీ మేయర్ శైలజ రెడ్డి, గూడూరు నియోజకవర్గ బిజేపి కన్వీనర్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, వైకాపా రైతు రాష్ట్ర నాయకులు కొండారెడ్డి నందగోపాల్ రెడ్డి, వైకాపా నాయకులు రామలింగారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, గూడూరు వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.

## తెదేపాలో చేరిన వైకాపా శ్రేణులు

కోట,మార్చి 18 ప్రభాతవార్త



కోట మండలం గూడలి పంచాయతీలోని పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం తెదేపా అభ్యర్ధి పాశిం సునిల్ కుమార్ ఆధ్వర్యంలో పసుపు కండవాలు కప్పుకున్నారు. వారిందరినీ సునిల్ కుమార్ సాధారంగా ఆహ్వానించారు. తెదేపా చేరిన వారు లక్కరఘునారాద్‌రెడ్డి, ఉథయభాస్కర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, నారాయణరెడ్డి, మాజీ సర్పర్ బోపయ్య, లక్కమమత, గోపాలయ్య, సర్వోజనమ్మ, మస్తాన్‌లు చేరారు. ఈ సందర్భంగా సునిల్ కుమార్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధి కనబడుతోందన్నారు. వైకాపా ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జలీల్ ఆహ్మద్, కన్వీనర్ ఎం,సర్వోత్‌మరెడ్డి ,రాష్ట్ర రైతు కార్యదర్శి, పలగాటి భాస్కర్ రెడ్డి, పాదర్తి కోటారెడ్డి, చిల్లకూరు ధశరాధరామిరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, రవీంద్రారెడ్డి,, బాలకృష్ణయాదవ్, మధుయాదవ్, చెంగాలరావు, షంషదీన్, దార సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం టౌన్‌బ్యాంక్‌పరిధిలో 5కోట్ల బకాయిల వసూళ్లు

### - టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ డా॥ భాగ్యరాజ్ ప్రభంజన్

### - జూలై వరకు పాలకవర్గం గడువు పొడిగింపు !!

కుప్పం, మార్చి 18 ప్రభాతవార్త



కుప్పం సహకార టౌన్‌బ్యాంకు పరిధిలో సుదీర్ఘకాలంగా పేరుకుపోయిన బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ డా॥ భాగ్యరాజ్ ప్రభంజన్ పేర్కొన్నారు. తమ పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టిన నాటినుంచి కొన్నేళ్లుగా పేరుకుపోయిన మొండి బకాయిలు సుమారు ఐదు కోట్ల రూపాయల మేర వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గతంలో బ్యాంకు పరిధిలో జరిగిన అవకతవకల్లో దాదాపు 1.91కోట్ల మేర నిధులు, బంగారం పక్కదారి పట్టాయని ఇందులో దాదాపు కోటి రూపాయల మేర రికవరీ చేసినట్లు చెప్పారు. ఈ అవకతవకలకు సంబంధించి కేసు నమోదై చార్జిషీట్‌ను సైతం పోలీసులు దాఖలు చేశారని పేర్కొన్నారు. మిగతా 91లక్షల రికవరీకి సైతం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా కుప్పం టౌన్‌బ్యాంక్ పాలకవర్గాన్ని కొనసాగిస్తూ ఈనెల 15వతేది వ్యవసాయ, సహకార శాఖ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి బాబు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈఏడాది జూలై 13వతేది వరకు పాలకవర్గ గడువును ఆర్నెల్లకాలం పాటు పొడిగించారని తెలిపారు. బ్యాంకు అభివృద్ధికి తమ పాలకవర్గం పనిచేస్తోందన్నారు. బ్యాంకు పరిధిలో గృహ, బంగారం రుణాలు పొందిన వారు సకాలంలో బకాయిలు చెల్లించి బ్యాంకు పురోభివృద్ధికి సహకరించాలన్నారు. ఈఏడాదితో బ్యాంకు ఏర్పాటై వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటోందన్నారు.

## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు ప్రారంభం

నాయుడుపేట, మార్చి 18 ప్రభాతవార్త



ప్రశాంతంగా 10వతరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. నాయుడుపేట, చిట్ట మూరు మండలాల్లోని పరీక్షాకేంద్రాల వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పర్య వేక్షణలో ఉదయం 8 గంటల నుంచే బారులు తీరారు. నాయుడుపేటలో 6, చిట్టమూరు మండలంలోని 3కేంద్రాల్లోపరీక్షలనువిద్యాశాఖతోపాటు అధికారులు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు.పుదూరుగురుకులం విద్యార్థులు నాయుడు పేటలో మొదటి రోజు పరీక్ష రాశారు.పలుచోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.

## 25న పాండురంగ స్వామి ఆరాధన

బాలాయపల్లి, మార్చి 18, ప్రభాతవార్త

పెరిమిడిలో ఈ నెల 25న శ్రీపాండురంగ స్వామి 82వ ఆనంద అగ్నిగుండ ప్రవేశమహోత్సవం జరుగుతుందని బ్రహ్మానందపండరిభజన బృందం తెలిపింది. అగ్నిగుండంసందర్భంగా పాండురంగ స్వామి వారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని చెప్పారు. రాత్రి టిటిడి అన్నమాచార్య వారిచే పాటకచ్చేరి, హరికథ ఇత సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. నెల్లూరు ఎన్ఎల్ స్పెషాలిటీ హాస్పిటల్‌చే ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు.

## సాయికృష్ణతో మదాసు భేటీ



వెంకటగిరి టౌన్, మార్చి 18, ప్రభాతవార్త

ఎస్‌విబిసి ఛైర్మన్ డాక్టర్ సాయికృష్ణ యాచేంద్రను మాజీ ఎమ్మెల్సీ మదాసు గంగాధరం మర్యాద పూర్వకంగా కలిశారు. వెంకటగిరిలోని సాయికృష్ణ నివాస గృహానికి వెళ్లి మాజీఎమ్మెల్యే మాదాసు గంగాధరం సత్కరించారు. 1985 సంవత్స రంలో సాయి కృష్ణ యాచేంద్ర ఎమ్మెల్యేగా ఉండగా తనకు మంచి స్నేహితుడని గంగాధర్ తెలిపారు. వారితో పాటు టౌన్ క్లబ్ అధ్యక్షులు లక్కమనేని కోటేశ్వర రావు, రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు ప్రారంభం

బాలాయపల్లి, మార్చి 18, ప్రభాతవార్త

బాలాయపల్లి,జయంపు,ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి.జయంపు కేంద్రంలో 72 మంది, బాలాయపల్లి పాఠశాలలో 142 మంది మొత్తం 214 మంది పరీక్షకు హాజరయ్యారు.

## కట్టుదిట్టంగా పదో తరగతి పరీక్షలు

వెంకటగిరి టౌన్, మార్చి 18, ప్రభాతవార్త

పట్టణంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ తోట వెంకటేశ్వర్లు తెలిపారు. వెంకటగిరిలో ఏడు పరీక్ష కేంద్రాలలో1270 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన సర్వేపల్లి సురేష్



బాలాయపల్లి, మార్చి 18, ప్రభాతవార్త

వెంకటగిరిలోని నేదరుమల్లి బంగ్లాలోని ఎస్‌జేఆర్ భవనంలో వైసిపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని బాలాయపల్లి మండలం సుబ్రమణ్యం గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు సర్వేపల్లి సురేష్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసారు.

## చంద్రబాబుకు లక్ష మెజార్టీ తేవాలి

శాంతిపురం, మార్చి 18 ప్రభాతవార్త : కుప్పంలోఈసారి తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు కృషి చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథనాయుడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో నేతలు నాగభూషణంరెడ్డి, జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, నాగరాజు, శ్యామలమ్మ పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## సూపర్‌సిక్స్‌కు అనూహ్య స్పందన

విజయపురం, మార్చి 18 ప్రభాతవార్త: సూపర్‌సిక్స్ పథకాలకు అనూహ్య స్పందన లభిస్తోందని రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి చుక్కా ధనంజయయాదవ్ అన్నారు. సోమవారం కమ్మకండ్రిగ, ఒరూరు, ఆపాకం, ముత్తప్పరెడ్డి కండ్రిగ, మాధవరం, ఎల్ల సముద్రం గ్రామాల్లో టీడీపీ హామీల్లో భాగంగా సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను టీడీపీ బృందం ఇంటింటా పంపిణీచేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధానకార్యదర్శి బాబుయాదవ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణ భూష ణమ్మ, మండల జనసేన ఉపాధ్యక్షుడుశంకర్, నాయకులుసుధాకర్‌రాజు, తులసి రామా నాయుడు, మురళీనాయుడు, బాలయ్య, రవిచంద్రరెడ్డి, శివలింగం, మహేష్, జయరాజ్, సెల్వం, ఆర్ముగంరెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, మహేంద్ర, కపిల్ పలువురు టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## టిడిపిలో నిరసన గళం...ఆదిమూలం వద్దే వద్దు



సత్యవేడు, మార్చి 18 ప్రభాతవార్త : టిడిపి అభ్యర్థి ప్రకటనతో నిరసనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా సత్యవేడు టిడిపి అభ్యర్థిగా ప్రస్తుతం ఎమ్మెల్యే ఆది మూలంను టిడిపి అధిష్టానం ప్రకటించింది. ఆదిమూలం వల్ల తీవ్రంగా నష్టపోయామని, కేసులకు, మానసికంగా, ఆర్థికంగా నియోజకవర్గంలో తీవ్రంగా తెలుగుదేశం కార్యకర్తలు నష్టపోవడం జరిగిందని టిడిపి శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదిమూలం వద్దే వద్దు కొత్త వారే ముద్దు అనే నినాదంతో సత్యవేడు బేరిశెట్టి కళ్యాణ మండపం వద్ద స్థానిక టిడిపి పట్టణ నాయకులు, మండల నాయకులు ఏకమై టిడిపి అధిష్టానం వెంటనే కళ్ళు తెరిచి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఒక్కొక్కరుగా విలేకరులతో ఆదిమూలం చేసిన అన్యాయాలను వివరిస్తూ వస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది. మాజీ ఎంపిటిసిలు వినాయకం, వెంకటేశ్వర్లు, ధనశేఖర్, అమసరెడ్డి, రాధయ్య, సర్పంచ్‌లు, ఈశ్వరయ్య, మోహనయ్య, శివకుమార్ నాయుడు, సంతోష్ కుమార్ నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూతు కన్వీనర్లు నిరసన గళం వినిపించడం జరిగింది.

## క్రెడిట్ సొసైటీ జిఎం నియామకం వాయిదా

తిరుపతి, మార్చి 18ప్రభాతవార్త: టిటిడి ఉద్యోగుల కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ జనరల్ మేనేజర్ నియామకం వాయిదా పడింది. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలుకావడంతో ఈ నియామకం వాయిదా వేయడం జరిగిందని అధ్యక్షుడు చీర్లకిరన్ తెలిపారు. ఎటువంటి నియామకాలు చేపట్టకూడదనే నిబంధనతో జనరల్ మేనేజర్ నియామకం వాయిదాపడిందని తెలిపారు.

## దేశం నుంచి వైకాపాలోకి వలసల జోరు



శ్రీకాళహస్తిరూరల్, మార్చి 18 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలంలో రాజకీయ వేడి ఊపందుకుంది. ఆయారాం గయారాంల కాలం ప్రారంభం అయ్యింది. సోమవారం మండలం లోని మేలచ్చూరు, పల్లం, ఎల్లంపల్లి, గుండ్ల పల్లి, కాళం పల్లికి చెందిన 30 కుటుంబాలు సుమారు 300 మంది తెలుగు దేశానికి గుడ్‌బై చెప్పి వైకాపా పార్టీలో చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సమక్షంలో వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. శాసనసభ్యుడు మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న వారికి గుర్తింపు ఉంటుందన్నారు. అన్ని వర్గాల వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఎస్‌సి సెల్ అధ్యక్షుడు జి.కిరణ్ సారథ్యంలో గ్రామానికి చెందిన సుబ్బ రత్నమ్మ, చెంచమ్మ, వెంకటమ్మ, జయమ్మ, పోలమ్మ, ముంజుల, చీరాలమ్మ, స్వప్న, చిన్నమ్మ, బుజ్జమ్మ, సునీత, నాగమణి, వెంకటలక్ష్మి, ధనమ్మ, పోలమ్మ, తదితరులను పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.

## కామర్స్ అధ్యాపకునికి ప్రిన్సిపల్‌గా పదోన్నతి

తొట్టంబేడు, మార్చి 18 ప్రభాతవార్త: ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్‌గా మరియు కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా పనిచేసిన డాక్టర్ మురళీ ప్రిన్సిపల్‌గా పదోన్నతిపై చీరాలకు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా సోమవారం కళాశాల అధ్యాపకులు మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో అధ్యాపకులు ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేసి ఆయన్ను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో సంక్రాంతి రాజేంద్రుడు, వర్మ, రమేష్, రామసుంకన్న, రుద్రమదేవి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే వైకాపాను గెలిపించండి..!



తొట్టంబేడు, మార్చి 18 ప్రభాతవార్త : పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే పరిపాలన అందించేందుకు, అందుబాటులో ఉన్న తన భర్త బియ్యపు మధుసూధన్‌రెడ్డిని, రాష్ట్రంలో వైఎస్ ఆర్‌సిపి పార్టీని మరోసారి గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి సతీమణి బియ్యపుశ్రీవాణి తెలిపారు. అభివృద్ధి కావాలా...అందుబాటులో లేని వారు కావాలా అన్న నినాదంతో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని బోనుపల్లి, బోనుపల్లి హరిజనవాడ, తుమ్మలగుంట, తుమ్మలగుంట ఎస్‌టి కాలనీ, అంజూరుపాళెం, ఎర్రమిట్టగ్రామంలో గ్రామాల్లో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్దిపొందిన వారితో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుంచి అనునిత్యం ప్రజాసేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలచిన ఒకే ఒక వ్యక్తి తన భర్త బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. ముందుగా బియ్యపుశ్రీవాణికి తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నంవాసుదేవనాయుడు, ఎంపిపి ఉన్నంనిర్మల మరియు వైకాపా నాయకులు కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లత, పిఎసిఎస్ ఛైర్మన్ మణిబాబు నాయుడు, మండల వైకాపా అధ్యక్షులు శంకరయ్య, బోనుపల్లికి చెందిన జనసేన యువత మురళీ, రాజ, దాము, లీలమోహన్‌లు వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమాల్లో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రైస్తవ కమ్యూనిటి స్థలాన్ని కాపాడిన అధికారులు



శ్రీకాళహస్తి, మార్చి 18 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్ అక్రమణల అడ్డాగా మారింది. ఖాళీ కనబడితే చాలు భూ రాబందులు పాగా వేస్తున్నారు. తమకు ఏలాంటి అధికారం లేకున్నా తాము అధికార పార్టీ మద్దతు దారుల మంటూ పెత్తనం చెలాయిస్తూ అమ్ముకుంటు న్నారు. ఈ నేపథ్యంలో సర్వే నెంబర్ 368లో గతంలో క్రైస్తవులకు రాజీవ్ నగర్‌లో కమ్యూనిటి హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించారు. అయితే దీనిని కొందరు ఆక్రమించుకొనుటకు ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నా ప్రయోజనం లేకపోయింది. దాంతో వారు స్థానిక శాసనసభ్యునికి మొరబెట్టుకున్నారు. అలాగే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు. దాంతో ఆయన స్థానిక తహశీల్దార్‌కు సూచనలిచ్చారు. సర్వే నిర్వహించిన రెవెన్యూ అధికారులు ఈ స్థలం క్రైస్తవుల కమ్యూనిటి హాల్ నిర్మాణానికే అని నిర్థారించారు. ఈ మేరకు పాస్టర్ల సంఘానికి డిప్యుటీ తహశీల్దార్ రూప్‌చంద్ అప్పగించారు.

## మార్చి 26 నుంచి బ్యాంకు ఉద్యోగుల సమ్మె

నిండ్ర, మార్చి 18 ప్రభాతవార్త : అంచలవారిగా సమ్మెకు పూనుకుంటున్నట్టు సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఉమ్మడి చిత్తూరు, కృష్ణ జిల్లాల్లో దినసరి వేతనానికి పని చేస్తున్న క్యాజువల్ ఉద్యోగులు యూనియన్ నాయకులు తెలిపారు. బ్యాంకు యాజమాన్యం కార్మిక వ్యతిరేక వైఖరి నిరసిస్తు ఈనెల 26నుండి దశలవారీగా నిరసన తెలుపుతూ ఏప్రిల్ 2నుంచి నిరవధిక సమ్మెకు పూనుకుంటామని, యూనియన్ అధ్యక్షులు శివరాం, ప్రధాన కార్యదర్శి రాజేష్ తెలిపారు. దినేష్, ధరణి సాయి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సిపాయి భరోసా



రేణిగుంట, మార్చి 18 ప్రభాతవార్త: మండలపరిధిలోని తూకివాకం పంచాయతీ సూర్యానారాయణ పురంలో ఇటీవల మృతి చెందిన బి.చంద్రన్, సుశీలమ్మ కుటుంబాలకు సోమవారం సిపాయి భరోసా కింద 40 రకాల నిత్యావసర సరకులను ఎమ్మెల్సీ డా. సిపాయి సుబ్రహ్మణ్యం పంపిణీ చేశారు. డా.సిపాయి సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తానున్నానని భరోసా ఇచ్చారు. ఆ ప్రాంత యువకులు ఎంపీటీసీ ఆనందరావు ఆధ్వర్యంలో సిపాయి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జయమ్మ, శరవణ, అజయ్, శశికుమార్, అశోక్, స్టీఫెన్, జ్ఞానరత్నం లు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థిగా ఆదిమూలం పోటీ చేస్తే ఓడిస్తాం – వరలక్ష్మి

## పార్టీ నుంచి తొలగించేంత వరకు ఈ పోరాటం ఆగదు



కేవీబీ పురం, మార్చి 18 ప్రభాతవార్త: సత్యవేడు టీడీపీ అభ్యర్థిగా ఆదిమూలంను ప్రకటించడాన్ని నియోజకవర్గ మహిళా టీడీపీ అధ్యక్షురాలువరలక్ష్మి యాదవ్ వ్యతిరేకిం చారు. సోమవారం కేవీబీ పురంలో ఈ మేరకు నిరసన వ్యక్తం చేశారు. ఆదిమూలంను తప్పించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. వైసీపీలో ఉన్నప్పుడు తమను ఎంతో ఇబ్బందులు పెట్టా రని ఆయనకి ఇప్పుడు టీడీపీ పార్టీ టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కార్య క్రమంలో టీడీపీ సీనియర్‌నాయకుడు శివరావు, వరలక్ష్మి, మునికృష్ణ, బాలయ్య, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే రాష్ట్రాభివృద్ధి : గాలి భానుప్రకాష్



నిండ్ర, మార్చి 18 ప్రభాతవార్త : డబుల్‌ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధిస్తుందని నగరి టిడిపి అభ్యర్థి గాలి భానుప్రకాష్ అన్నారు. సోమవారం మండలంలోని చవరంబాకం పంచాయతీలో బాబు ష్యూరిటీ భవితకు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికి పంపిణి చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర బాబునాయుడు అనుభవం, పరిపా లనా దక్షతరాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. ఈఎన్నికలలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఓటరు తెలుగుదేశం పార్టీని ఆదరించాలన్నారు. కార్యక్ర మంలో మండల టిడిపిఅధ్యక్షులు వెంకటేశ్వరరావు, రాష్ట్ర యస్‌సి సెల్ ఉపాధ్య క్షులు ధశరథవాసు, నాయకులు లోకనాధంనాయుడు, జయరామ్, బాబుయాదవ్, సెల్వం, గోపి, సతీష్, రఘుయాదవ్, విజయ్‌కుమార్, జగన్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ శిక్షణ శిబిరం



నగరి, మార్చి 18 ప్రభాతవార్త: పదార్థ విజ్ఞాన శాస్త్రంలో ఇటీవల ఆవిష్కరణలు, పురోగతులు అనే అంశం మీద 3రోజులు జాతీయశిక్షణ శిబిరం నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారం భమైంది. కళాశాలఅధ్యక్షుడు డా.వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. విద్యార్థులు పరిశోధన రంగం వైపు చేయాల్సిన కృషి గురించి ఆయా అంశాలను ఉటకంస్తూ ప్రసంగించారు. భౌతికశాస్త్రం ఆచార్యులు డా. బి.ఎన్.రెడ్డి, బిట్స్ పిలాని హైదరాబాద్ వారు అడ్వాన్స్ సింథసిస్ ఆఫ్ నానో మెటీరియల్స్ ఫర్ వేరియస్ అప్లికేషన్స్ అనే అంశం మీద ప్రసంగించారు. ముఖ్య అతిథిగా శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం సైన్స్ విభాగ అధ్యక్షుడు కె.టి.రామకృష్ణ ఇటీవల జరిగిన పదార్థ విజ్ఞానం పురోగతులను గురించి వినూత్నమైనటువంటి ధోరణిలో ప్రసంగించారు. గౌరవఅతిథులుగా శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం మాజీ రెక్టార్ డా.జయశంకర్, ప్రభుత్వ డిగ్రీకళాశాల రీజినల్ జాయింట్ డైరెక్టర్ పి.బాబు పాల్గొని మాట్లాడారు. ఈ మూడు రోజుల శిక్షణ శిబిరం సమన్వయకర్త కళాశాల భౌతిక శాస్త్రం అధ్యాపకులు డాక్టర్ బి.రమేష్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ కళాశాల అధ్యాపకులు, డిగ్రీ, పీజీ, సైన్స్ విద్యార్థులు, సైన్స్ విభాగపు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ సంఘం జిల్లా కొత్త కార్యవర్గం

### అధ్యక్షురాలుగా లక్ష్మికళ, ప్రధాన కార్యదర్శిగా జె. గంగాదేవి



తిరుపతి హెల్త్, మార్చి 18 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ఆశావర్కర్స్ యూనియన్ ఎఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో గంధమనేని శివయ్య భవన్‌లో జరిగిన నగరఆశా వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో జిల్లాకొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు ఏఐటియుసి అధ్యక్ష, కార్య దర్శులు కేవైరాజా, ఎన్‌డిరవి తెలిపారు. కనీస వేతనం 26 వేల రూపాయిలు ఇవ్వాలని, మెడికల్ ఉద్యో గులుగా గుర్తించాలన్నారు. సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కాగా అధ్యక్షురాలిగా లక్ష్మీకళ, ప్రధాన కార్యదర్శిగా జె. గంగాదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీలక్ష్మి, కోశాధికారిగా ఆయేషాతో పాటు కార్యవర్గం ఉపాధ్యక్షులుగా రాజేశ్వరి, మంజుల రేఖ, మునేశ్వరి, అన్నపూర్ణ, సహాయ కార్య దర్శిలు ధనలక్ష్మి, పరిమళ, వసంత, శైలజ, దేవి వీరితో పాటు 11 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలియజేసారు.

## భజరంగ్ దళ్ తిరుపతి కన్వీనర్‌గా కిరీటి కృష్ణారెడ్డి



తిరుపతిరూరల్, మార్చి 18 ప్రభాతవార్త: భజరంగ్ దళ్ తిరుపతినగర్ కన్వీనర్‌గా ఐ.కిరీటి కృష్ణారెడ్డిని నియమించినట్లు భజరంగ్ దళ్ దక్షిణాంధ్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, కాకర్ల రాముడు ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర విస్తృతస్థాయి సమా వేశం ఆదివారం తిరుపతి నిర్వహించారు. ఈ సమావేశంలో కిరీటి కృష్ణారెడ్డిని తిరుపతి నగర కన్వీనర్‌గా ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కిరీటిరెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం, భావితరాల భవిష్యత్ కోసం తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు అప్పగించిన విధులను తూచతప్పకుండా నిర్వర్తిస్తానని తెలిపారు.

## ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు టోకరా: పోలీసులకు ఫిర్యాదు



తొట్టంబేడు, మార్చి 18 ప్రభాతవార్త : ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఆరుమంది వద్ద నగదు వసూలు చేసి అడిగితే తాము ఆత్మహత్య చేసుకుంటామని బెదిరిస్తున్నారని టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని దక్షిణకైలాస్‌నగర్ (ఎస్‌డికెనగర్) వినాయకవీధిలో నివాసం ఉంటున్న ఒయువతి నిరుద్యోగులు ఇప్పిస్తామని చెప్పి పలువురు నిరుద్యోగులను మోసం చేసింది. ఆరుమంది నుంచి సుమారు 15లక్షలకు పైగా వసూలు చేసిన యువతి మోసం పై టుటౌన్ పోలీసులకు మోసపోయిన వారు లిఖిత పూర్వకంగా ఫిర్యాదుచేశారు. నగదు తీసుకున్న వ్యక్తులకు బెంగుళూరులో ఉద్యోగాల్లో చేరాలని కోరడంతో వారు బెంగుళూరుకు చెప్పిన కంపెనీలకు వెళ్ళగా ఉద్యోగాలు లేవని చెప్పడంతో తాము మోసపోయామని గ్రహించిన వారు టుటౌన్ పోలీసులకు పిర్యాదుచేశారు.

## దేవస్థానం పాలకమండలి సభ్యులకు సత్కారం



శ్రీకాళహస్తి, మార్చి 18 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సభ్యులు పాలకమండలిలో ఇద్దరు సభ్యులుగా నియమించడంతో ఆర్యవైశ్యులు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు మధు సూదన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య కుటుంబసభ్యులు జూలుగంటి సుబ్బారావు, రాముగుప్తాలను దుశ్శాలువతో సత్కరించి మెమెం టోను అందించారు. ఈసందర్భంగా వాసవీకన్యకా పరమేశ్వరీ ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య దేవాలయ అధ్యక్షులు జూలుగంటి మురళీ మోహన్, స్వరూప, భార్గవమూర్తి, గుర్రప్పశెట్టి, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు ప్రమాద బాధితులకు మదిద్దెలహరి పరామర్శ



శ్రీకాళహస్తి, మార్చి 18 ప్రభాతవార్త: స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీ వద్ద శ్రీకాళహస్తి డిపో ఆర్టీసి అద్దెబస్సు, లారీ ప్రమాద ఘటనలో గాయపడి స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాదితులను ఏరియా ఆస్పత్రిలో రాష్ట్ర ఏపిఎస్ఆర్టీసి వైస్ ఛైర్మన్ మిద్దెలహరి పరామర్శించి వారికి వెంటనే చికిత్స అందించాలని ఆస్పత్రి వైద్యులను ఆదేశించారు. కంటి వద్ద తీవ్రగాయమైన పెళ్ళకూరుకు చెందిన వృద్దురాలికి రూ.2వేలు ఆర్థికసాయం అందించి 108 ద్వారా మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. ప్రమాదానికి బస్సుడ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని బాధితులు తెలుపగా డిఎంతో ఫోన్‌లో మాట్లాడుడూ ఆర్టీసి హైర్ బస్సు యజమానికి నోటీసులు ఇవ్వాలని నిర్లక్ష్యంగా బస్సు నడిపిన డ్రైవర్‌పై కఠిన చర్యలుతీసుకోవాలని తెలిపారు.

## జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకుందాం



ఏర్పేడు, మార్చి18, ప్రభాతవార్త; జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసి జగనన్న రుణం తీర్చుకుందామని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మడిబాక, దళితవాడ, అరుంధతివాడ, ఎస్టీకాలనీ, రాజులకండ్రిగ గ్రామాల్లో ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి సోమవారం ఉదయం 6గంటల నుంచే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భ ంగా ప్రజలు పూలమాల లతో ఘన స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ జగనన్న మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రతి ఒక్క సంక్షేమ పథకం మహిళల ఖాతాల్లోనే వేస్తున్నారన్నారు. మానాన్న బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ప్రజలతోనే మమేకమై వారి మధ్యనే ఉంటూ ప్రజాసేవ చేస్తున్నారని పేర్కొన్నారు. మరొక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి కిషోర్‌రెడ్డి, మండల అధ్యక్షులు రమణయ్యయాదవ్, వైస్ ఎంపిపి శ్రీనివాసులు యాదవ్, కోఆప్షన్ మెంబరు బత్తిశెట్టి, సింగిల్‌విండో ఛైర్మెన్ జనార్ధన్ యాదవ్ తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు



ఏర్పేడు, మార్చి18, ప్రభాతవార్త; మండలంలోని యండి పుత్తూరు గ్రామ సచివాలయం ప్రాంగణంలో రాస్ మరియు టాటా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచి మోహన్‌ప్రియ మాట్లాడుతూ ప్రతి మహిళా ఈవైద్య పరీక్షలు చేయించుకోవాలని రాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా 150మందికి నోటి క్యాన్సర్, రొమ్ముక్యాన్సర్, గర్భముఖద్వార క్యాన్సర్, బిపి, షుఘర్ పరీక్షలు నిర్వహించి వాటిపై టాటా ట్రస్టు వారు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రాస్ మహిళాభారతి ప్రాజెక్టు అధికారి బాలాజిరెడ్డి మాట్లాడుతూ 30 నుంచి 60 ఏళ్ల లోపు వారు ప్రతి 6మాసాలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రాస్ ఫీల్డ్ అధికారి వెంకట్ కుమార్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మునిపార్థసారధి, క్లస్టర్ లీడర్లు హైమావతి, సుబాషిణి, అనిమేటర్ రేవతి, తిరుపాల్, టాటాట్రస్ట్ సిబ్బంది, ప్రోగ్రామ్ మేనేజర్ హేమంత్ కుమార్, డాక్టర్లు వెంకయ్య బాబు, రెడ్డి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మోహిత్‌ను ఆశీర్వదించండి ఎమ్మెల్యేగా గెలిపించండి



తిరుచానూరు, మార్చి 18 ప్రభాతవార్త : జగనన్న ప్రభుత్వంలో ప్రజలు అందరికీ మేలు జరిగిందని, రానున్న ఎన్నికల్లో మోహిత్ ఆశీర్వదించాలని తిరుచానూరు ప్రజలను చెవిరెడ్డి లక్ష్మి కోరారు. తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయితీ లక్ష్మీనగర్ నుంచి మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభిం చారు. ప్రతి ఇంటికి వెళ్లి మోహిత్ రెడ్డిని ఆదరించి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. చ ఎన్నికల ప్రచారంలో మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పెద్ద ఎత్తున మహిళలు, యువత చెవిరెడ్డి లక్ష్మి వెంట తిరుగుతూ కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేసారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి నాయకత్వంలో కె. మధు, ఎంపిటిసి నరేష్ రెడ్డి, వార్డు సభ్యురాలు లక్ష్మి, కార్యకర్తలు హరి, శివ, గుణశేఖర్, నాటార్ రాజేంద్ర, శంకర్, దుర్వాసులు, వెంకటేష్, రాజా ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "వినియోగదారుడే రారాజు" గోడపత్రిక ఆవిష్కరణ



తిరుపతి, మార్చి 18ప్రభాతవార్త: తిరుపతి జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ప్రచురించిన "వినియోగదారుడే రారాజు"గోడపత్రికను సోమ వారం ఆవిష్కరించారు. సిసిఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అనంతశర్మ, తిరుపతి జిల్లా వినియోగ దారుల ఫోరం అధ్యక్షుడు రాజారెడ్డి, సిసిఐ తెలం గాణా రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్, జాతీయ కార్యవర్గ సభ్యులు చక్రపాణి, శంకర్‌లాల్ తదిత రులు పాల్గొన్నారు. వినియోగదారుడు తమ హక్కుల్ని తెలుసుకుని బాధ్యతతో వస్తు నాణ్యతలో, సేవా సంస్థల సేవలో లోపంలో నష్టం జరిగినపుడు అప్పటికప్పుడు ప్రశ్నించడం, అధికారులకు ఫిర్యాదు చేయడం ,వినియోగదారుల ఫోరం ఆశ్రయించడం ఉద్యమంలా కృషి చేసి నష్టపరిహారం పొందవచ్చన్నారు.

## పది పరీక్షలకు పటిష్ట చర్యలు



చంద్రగిరి, మార్చి 18 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షలకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు ఎంఈఓ శ్రీవరం లలితకుమారి అన్నారు. పది పరీక్షలు సోమవారం మొదటి రోజున 9.30 నుండి 12.45 గంటల వరకు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గల పరీక్ష కేంద్రాలలో మొదటి రోజున 1131 మంది హాజరు కాగా 34 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పోలీసులతో పటిష్ట భద్రతాచర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు కనీసం 15 నిమిషాలకు ముందుగా చేరుకునే విధంగా తల్లిదండ్రులు ప్రణాళిక వేసుకోవాలన్నారు.

## భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాలి..!



తిరుపతి, మార్చి 18 ప్రభాతవార్త: చారిత్రాత్మక చంద్రగిరిలో టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థిగా బరిలోదిగిన పులివర్తి నాని భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాలని 35వ వార్డు డివిజన్ కార్పొరేటర్ ఆర్.సి.మునికృష్ణయ్యఆకాంక్షించారు. మునికృష్ణయ్య ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు మస్తాన్ నాయుడు, టిఎన్‌టియుసి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, జనరల్ సెక్రటరీ కరాటే చంద్ర, 24వ వార్డు డివిజన్ నాయకుడు ఆనంద్, పార్టీ కార్యకర్తలతో సోమవారం ఆయన నివాసంలో కలసి దుశ్శాలువతో శ్రీవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.

## టిడిపిలో చేరిన మాజీ నెడ్‌క్యాఫ్ ఛైర్మన్ ఆర్‌డి ఏకాంబరం



నారాయణవనం, మార్చి 18 ప్రభాతవార్త : నారాయణవనం మండల కేంద్రానికి చెందిన మాజీ నెడ్‌క్యాఫ్ ఛైర్మన్, సీనియర్ వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్‌డి ఏకాంబరం, నారాయణవనం మండల బిసిసెల్ వైకాపా అధ్యక్షులు గాండ్ల కె శివకుమార్ ఆదివారం రాజీ నామా చేసిన విషయం తెలిసిందే. సోమవారం సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ 1983 నుంచి టిడిపిలో క్రియాశీలక పాత్రను పోషించి టిడిపి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఏకాంబరం, 2019లో టిడిపికి రాజీనామా చేసి వైకాపాలో చేరి పార్టీ కోసం పని చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వైకాపాలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఆ పార్టీకి రాజీనామా చేసినట్టు ఆర్‌డి ఏకాంబరం తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల్లో సత్యవేడు ఎమ్మెల్యేగా కోనేటి ఆదిమూలంను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి సమిష్టిగా పని చేస్తామన్నారు. అనంతరం టిడిపి కండువా వేసి దుస్సాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల స్థాయి నాయకులు ఎన్ భాస్కరన్, పి గోవిందస్వామి, కెఎస్‌రవి, దానా పరశురామయ్య, తిరువేంగడంమొదలి, చంద్రశేఖర్‌శెట్టి, మాణిక్యంరెడ్డి, వేలురెడ్డి, కుమార్, ఆరుముగంశెట్టి, గోవిందశెట్టి, పళణిశెట్టి, రమేష్‌శెట్టి, టికె గణేష్‌బాబు, బాలయ్య, బాలచంద్రనాయుడు, జయచంద్రానాయుడు, సి వాసుదేవయ్య, దొరవేలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పద్మావతీ అమ్మవారికి పంగుణోత్తర ఉత్సవాలు

నారాయణవనం, మార్చి 18 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని నారాయణవనంలో ప్రసిద్ది చెందిన పద్మావతీదేవి అమ్మవారికి మంగళవారం నుంచి నుంచి వారం రోజుల పాటు పంగుణోత్త_ర ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం అమ్మవారికి ఏకాంతంగా ఊంజల్‌సేవ నిర్వహిస్తామన్నారు. చివరిరోజు ఈనెల 25వతేది సోమవారంతో ముగుస్తుందన్నారు. చివరి రోజు సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చివాహనంపై ఊరేగించిన తర్వాత ఊంజల్‌సేవతో ముగియనుంది.

## తెలుగుదేశం పార్టీలో చేరికలు



శ్రీకాళహస్తిరూరల్, మార్చి 18 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలంలోని పలు గ్రామాల్లో వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసల జోరు పెరిగింది. ఎన్నికల నోటిఫి కేషన్ జారి అయినప్పటి నుంచి పలువురు తెలుగు దేశం అభ్యర్థి స్వగ్రామమైన ఊరందూరుకు వచ్చి పార్టీ తీర్థాన్ని పుచ్చుకుంటు న్నారు. ఈ నేపథ్యంలో సోమవారం అక్కూర్తికి చెందిన మాజీ ఎంపిటిసి సుబ్బరామిరెడ్డి అధ్వర్యంలో నాగార్జున్‌రెడ్డి, బాలసుబ్రమణ్యం రెడ్డి, తిరుపాల్, రవి, సుధాకర్, మునికృష్ణయ్య, సురేష్, చెంచు కృష్ణారెడ్డి, సుబ్రమణ్యం, మోహన్‌రెడ్డి, జయగోపాల్, హనుమాన్‌రెడ్డి, తేజ భాస్కరయ్య తదితరులు పార్టీ అభ్యర్థి సుధీర్‌రెడ్డి సారథ్యంలో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. కాగా పట్టణంలోని విఎం పల్లిలో కూడా వలసల జోరు ఊపందుకుంది. సిహెచ్‌మోహన్, పసల సాయి దుర్గా, షణ్ముగం సుబ్రమణ్యం వారి మిత్ర బృందం తో కలసి తెలుగుదేశం పార్టీలో సుధీర్‌రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీ కోసం పాటు పడే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని సుధీర్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

# తెలుగుదేశంలో సర్వం పోగొట్టుకున్నా : రావూరి

- వైకాపాలో రావూరి ఈశ్వర్‌రావు చేరిక



చిత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త: బిసీల పార్టీ అని తెలుగుదేశంను నమ్మి సర్వం పోగొట్టుకున్నానని మాజీ జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షుడురావూరి ఈశ్వర్‌రావు అన్నారు. చిత్తూరు గురునగర్‌కాలనీ లోని ఆయననివాసంతో సోమవారం ఆయనను వైకాపా అభ్యర్థి ఎంసి విజయా నందరెడ్డి వైకాపా కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావూరి ఈశ్వర్‌రావు మాట్లాడుతూ బిసీల వ్యతిరేక పార్టీగా తెలుగుదేశం ముద్ర పడిందని ఇందుకు తానే నిదర్శనమన్నారు. ఆ పార్టీలో బిసీలకు సముచిత స్థానం లేదని బిసీలను అణగదొక్కారన్నారు. తెలుగుదేశం అధ్యక్షులు చంద్రబాబు నాయుడు తనను ఆహ్వానించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశిస్తే ఆ మేరకు తాను శక్తివంచన లేకుండా పార్టీకి సేవలందించాన న్నారు. 2004 ఎన్నికల్లో చిత్తూరు తెలుగుదేశం అభ్యర్థి ఎ.ఎస్ మనోహర్ విజయంలో తాను కీలకపాత్ర పోషించానన్నారు. అగ్రవర్గాలకు చెందిన కొందరు కరుడుగట్టిన నాయకులు తనను హేళన చేసి అవ మానకరంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబంను వీధిలోకి లాగారని, తన ఆస్తులు జప్తు అయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించా రన్నారు. వైకాపా అభ్యర్థుల విజయానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్ ఆర్. చంద్రశేఖర్, చుడా ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ జ్ఞానజగదీష్, మార్కెట్ కమిటీ ఛైర్మన్‌రాహుల్‌రాజారెడ్డి, టౌన్‌బ్యాంకు ఛైర్మన్ రామ్‌గణేష్, వైకాపా నాయ కులు కట్టమంచి శేఖర్, కుమారస్వామిరెడ్డి, అన్బు, శిరీష్‌కుమార్‌రెడ్డి, తవణంపల్లి మండల వైకాపా నాయకులు పట్నం రాజారెడ్డి, కృష్ణాపురం వై. రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోలా ఆనంద్‌కుమార్‌పై అసత్య ప్రచారాలు మానుకోండి



తొట్టంబేడు, మార్చి 18 ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ కన్వీనర్ కోలా. ఆనంద్ కుమార్‌పై చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని బిజెపి నాయకులు, కార్యకర్తలు, తెదేపా, వైకాపా, జనసేన నాయకులు హితవు పలికారు. ఈసందర్భంగా సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా అన్ని మీడియా ఛానల్లోను బిజెపి టిడిపి, జనసేన కలిసి పొత్తులో భాగంగా బిజెపికి అసెంబ్లీ సీటు కేటాయిస్తారని ప్రచారం చేయడం జరిగిందని అదేవిధంగా బిజెపి పార్టీ అధిష్టానం కూడా శ్రీకాళహస్తి సీటును కేటాయించినట్లు అనేక రోజులుగా వివిధ ప్రచార మాద్యమాల ద్వారా అందరికి తెలిసిందే అన్నారు. వీటి ఆధారంగా తమ నాయకుడు బిజెపి రాష్ట్ర కార్యదర్శి మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా. ఆనంద్ ఆయన ప్రయత్నాల్లో భాగంగా గత కొన్ని రోజులుగా డిల్లీ, విజయవాడలో ఉంటున్నారన్నారు. దీన్ని ఆసరగా చేసుకుని నియోజకవర్గంలోని కొందరు రాజకీయ నాయకులు వద్ద డబ్బులు తీసుకుని కోలా. ఆనంద్ శ్రీకాళహస్తి వదిలివెళ్ళిపోయినట్లు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఆరోపణలు చేస్తున్న ఎవరైనా సరే, ఏపార్టీలో ఉన్న వారైనా సరే శ్రీకాళహస్తి నడిబొడ్డులోని పెండ్లిమండపం వద్ద బహిరంగ చర్చకు రావచ్చని సవాల్ విసిరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, జిల్లా మీడియా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్, పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు, రాష్ట్ర ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్వీరమణ, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్‌బాబు, కూనాటి నాగరాజు, వేదాంకృష్ణయ్య, జిపాలెం తేజోవతి, బాలాజీ, పట్టణ యువమోర్చాఅధ్యక్షుడు తానికొండ్ల భరత్‌కుమార్, కోనేటి అయ్యప్ప, మద్దువాసుయాదవ్, పుణ్యండిల్లీకుమార్ పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర



తిరుపతి కార్పొరేషన్, మార్చి 18 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ షాని నూతన జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసారు.

## అనుమతి లేకుండా బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగులు పెట్టరాదు



తిరుపతి కార్పొరేషన్, మార్చి 18 ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, ఎవ్వరు కూడా తమ అనుమతి లేనిదే నగరంలో ఎక్కడ కూడా బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగులు పెట్టరాదని తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అధితి సింగ్ సోమవారం తెలిపారు. తిరుపతి నగరంలో ఇప్పటికే ఏర్పాటు చేసి వున్న అన్నీ పోస్టర్లు, బ్యానర్లను తొలగించడం జరిగిందని ప్రభుత్వం ఏర్పాటుచేసి ఫ్లయింగ్ స్క్వాడ్ల నగరంలో పర్యటిస్తూ నియమ నిబంధనలు పటిష్టంగా అమలు పరిచేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు, ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైన ప్రవర్తిస్తే చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తిరుపతి రిటర్నింగ్ అధికారి, కమిషనర్ అధితి సింగ్ తెలిపారు.

## ఎన్నికల నియమావళికి తూట్లు : తొలగని ఫ్లెక్సీలు



నాయుడుపేట, మార్చి 18 ప్రభాతవార్త : ఎన్నికల కోడ్ శనివారం నుంచే అమల్లోకి వచ్చినా నిబంధనలను ఉల్లంఘిస్తూ బోర్డింగులు సోమవారం కూడా దర్శనమిస్తుండటం పలువిమర్శలకు తావిస్తోంది. దొరవారిసత్రం మండలం జాతీయ రహదారి వెంబడి ఉన్న నెలబల్లి గ్రామంలో ఓ వైసీపీ నేత ఇంటిపై మా నమ్మకం నువ్వే జగన్ అనే పెద్ద బ్యానర్ ఉన్నప్పటికీ అధికారులు తొలగించక పోవడం పట్ల పలుఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్ని కల కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాల్సి న అధికారులు కోడ్‌అమల్లోకి వచ్చి మూడురోజులు గడుస్తున్నా బోర్డింగులు తొలగించక పోవడాన్ని కొందరు ప్రశ్నిస్తున్నారు. అలాగే నాయుడుపేట, చిట్టమూరు మండలాల్లోని పలు గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ అనే వైసీపీ స్టిక్కర్లు ఆయా ఇళ్ల గోడల మీద దర్శనమిస్తున్నాయి. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేసేలా ఉంటేనే పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిం చేందుకు అవకాశం ఉంటుంది. ప్రారంభరోజుల్లోనే అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఏకపక్ష నిర్ణయాలతో వైసీపీ ఫ్లెక్సీలను తొలగించకపోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పార్టీలకు అతీతంగా అధికారులు ఎన్నికల విధులు నిర్వహించాల్సి న అవసరం ఉంది.

## వేలం పాటద్వారా రూ. 2.09కోట్లు ఆదాయం



బోయకొండ(చౌడేపల్లి), మార్చి 18 ప్రభాతవార్త : శక్తిస్వరూపిణీ బోయకొండగంగమ్మకు వేలం పాటద్వారా రూ. 2,09, 38,000లు ఆదాయం వచ్చినట్లు ఈఓచంద్రమౌళి తెలిపారు. బోయ కొండపై ఛైర్మన్ నాగరాజరెడ్డిఆధ్వర్యంలో వేలం పాటలు జరిగాయి. దేవస్థానం, పంచాయతీలకు చెందిన టోల్‌గేట్‌ను సంవత్సర కాలంపాటు నిర్వహించుకునే హక్కును భవానీనగర్ రఘుపతి నాయుడురూ. 65లక్షలకు దక్కించుకొన్నారు. పెద్దభోగము, చిన్నభోగము సేకరించుకునే హక్కును రూ. 82.03లక్షలకు భవానీనగర్ లడ్డు రమణ, తలనీలాలు సేకరించుకునే హక్కును రూ. 38.10లక్షలకు కొలింపల్లి గంగిరెడ్డి, కొండకింద క్యాంటీన్, ఐస్‌క్రీమ్‌లు, కూల్‌డ్రింక్స్ విక్రయించుకునే హక్కును రూ. 6.01లక్షలకు గంగాపురం డిష్‌సూరి, కోళ్ళు విక్రయించుకొనే హక్కును రూ. 6.43 లక్షలకు ఎ. ప్రసాద్, పాదరక్షకులు భద్రపరచు కొనే హక్కును రూ. 4.76లక్షలకు గౌతమ్, కొబ్బరిచిప్పలు సేకరించుకునేహక్కును రూ. 7.05లక్షలకు డి. నరసిం హులు దక్కించుకొన్నారన్నారు. ఫిబ్రవరి7న వివిధ వనరులకు నిర్వహించిన వేలం పాటల్లో రూ. 2,28, 70,000లు, ఫిబ్రవరి 8న 1,01,13,000లు నేటితో మొత్తం రూ. 5,39,21,000లు దేవస్థానానికి ఆదాయం సమకూరిందన్నారు.

## ప్రతినాయకుడు బాధ్యతతో వ్యవహరించాలి

- ఆర్.ఓ మధుసూదనరెడ్డి



పుంగనూరు, మార్చి 18 ప్రభాతవార్త : త్వరలో జరిగే ఎన్నికలలో ప్రతిరాజకీయ నాయకుడు, ఉద్యోగి, పౌరులు బాధ్య తతో వ్యవహరించాలని ఎన్నికల నిబంధనలను పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుసూదనరెడ్డి సూచించారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని మండలాల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలకు ప్రత్యేకంగా అనుమతి ఉండాలని, అదేవిధంగా రెచ్చగొట్టేవాఖ్యలు, ఇతర పార్టీలనుకించపరచే విధంగా ప్రవర్తించ రాదన్నారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించినవారిపైవెంటనేతమకు ఫిర్యాదుచేయాలనా న్నారు. పోలింగ్ కేంద్రాల గురించి ఎప్పటికపుడుసమచారాన్నికిందిస్థాయి వారి వద్దనుంచి తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నర్సింహప్రసాద్‌రెడ్డి, ఆరుమండలాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైసిపి నుంచి టిడిపిలో చేరికలు



పుత్తూరు, మార్చి 16 ప్రభాతవార్త : రూరల్ మండలం కెబిఆర్ పురం పంచాయతీ నుంచి వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 20 కుటుంబాలు నగరి తెలుగుదేశం అభ్యర్థి గాలి భాను ప్రకాశ్ సమక్షం లో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరాయి. పంచాయతీ పరిధి లోని దేవసేనాపురం నుంచి వెంకటేష్, వెంకటేష రెడ్డి, మణిరెడ్డి, వాసురెడ్డి, పాండు రెడ్డి, చెంచయ్య, శంకర్‌రెడ్డి, బాలాజీ రెడ్డి, సంతోష్, మునస్వామి, దుర్గ్యాసులు, కెబిఆర్ పురం ఆదిఆంధ్ర వాడ నుంచి శివకుమార్, శివయ్య, చెంచయ్య, కెబిఆర్ పురంహరిజనవాడనుంచిసొరకాయలు, నరసింహులు, మోహన్ రాజ్, రాజగోపాల్, సంతోష్‌లు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా భానుప్రకాశ్ మాట్లాడుతూ పది సంవత్స రాల నుంచి వైసిపి పాలనలో నగరి నుంచి ఎపిఐఐసి ఛైర్మన్, మంత్రిగా వున్నప్పటికీ నియోజకవర్గానికి ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. కార్యక్రమంలో టిడిపి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య, రూరల్ విభాగం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుడి. రవికుమార్, బాలాజీ, మాజీ అధ్యక్షుడు సిహెచ్. కరుణయాదవ్, తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, ఐటిడిపి నాయకుడు గాలి గోపినాథ్ పాల్గొన్నారు.

## ప్లాన్ అప్రూవల్‌లో విధిగా 1శాతం బి ఓ సి సెస్ వసూలు చేల్లించాలి



తిరుపతిరూరల్, మార్చి 18 ప్రభాతవార్త: ప్లాన్ అప్రూవల్ అయితే విధిగా 1శాతం సెస్‌ను బిల్డింగ్‌అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు (బిఓసి)కు చెల్లించాలని ఉప కార్మిక కమీషనర్ యం. బాలు నాయక్ తెలిపారు. ఉప కార్మిక కమీషనర్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ లక్ష్మీశ ఛైర్మెన్, కన్వీనర్ యం. బాలు నాయక్‌గా వ్యవహరించారు. ఈ సమావేశంలో డిఆర్వో పెంచల కిశోక్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, అకౌంట్స్ ఆఫీసర్, వర్క్స్ ఎగ్జిక్యూటివ్, ప్లాన్ అప్రూవల్ అథారిటీ, అడిషనల్ మునిసిఫల్ కమీషనర్ పంచాయతీరాజ్ డిపార్టుమెంట్ అధికారులు పాల్గొన్నారు. ప్లాన్ అప్రూవల్ అయితే విధిగా 1శాతం సెస్ బి ఓ సికి చెల్లించాలన్నారు. ప్రతి డిపార్టుమెంట్ యందు ఎటువంటి నిర్మాణాలు జరిగిన, ప్రవేట్ నిర్మాణాలు జరిగిని తప్పనిసరిగా 1శాతం సెస్ చెల్లించాలన్నారు. 1శాతంను సెస్ భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ నిధిలో జమ చేయాలని ఆదేశించారు.

## వరకట్న వేధింపు కేసులో ఉపాధ్యాయుడికి జైలు, జరిమానా

సంచలన తీర్పునిచ్చిన మెజిస్ట్రేట్

వెంకటగిరి టౌన్, మార్చి 18 ప్రభాతవార్త: వెంకటగిరి మొదటి తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్ట్ సంచలనాత్మక తీర్పును ఇస్తూ ఒక ప్రభుత్వటీచర్‌కు శిక్ష విధించింది. కేసు వివరాల్లోకెళ్తే ప్రభుత్వ టీచర్‌గా పని చేస్తున్న సుధాకర్‌రెడ్డి, 2011లో స్వప్నను వివాహం చేసుకున్నాడు. వివాహమైన కొన్ని సంవత్సరాల తర్వాత సుధాకర్‌రెడ్డి స్వప్నను అదనపు కట్నం కోసం మానసికంగా హింసించేవాడు. 20.7.2017న స్వప్న వెంకటగిరి పోలీస్ స్టేషన్‌లో తన భర్త మీద వరకట్నం వేధింపు కేసుపెట్టింది. ఈ కేసుపై వెంకటగిరి మొదటితరగతి జ్యుడిషియల్‌మేజిస్ట్రేట్‌కోర్టులో విచారణ జరగగా సోమవారం వెంకటగిరి కోర్టు జడ్జి అనూష ముద్దాయి అయిన చెవిరెడ్డిసుధాకర్ రెడ్డికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష, రెండు లక్షల రూపాయిలు జరిమానాను స్వప్నకు చెల్లించేలా తీర్పువెల్లడించారు. బాధితురాలు తరపున కేసును ఇన్చార్జి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేజే ప్రకృతి కుమార్ కేసును వాదించారు.

## ఎమ్మెల్సీ పదవులకు వేనాటి వారు అర్హులు కాదా !



సూళ్లూరుపేట, మార్చి 18 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ పదవులకు వేనాటి వారు అర్హులు కాదా అని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వేనాటి రామ చంద్రారెడ్డి తనయుడు వేనాటి సమంత్ రెడ్డి ప్రశ్నించారు. గత నలభై ఏళ్లుగా సూళ్లూరుపేట నియోజవర్గంలో టిడిపిలో ఉంటూ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నామని సమంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ అధిష్టా నాన్ని సూటిగా ప్రశ్నించారు. ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడు తూ తమ కుటుంబం 40 ఏళ్లగా పార్టీ కొరకు పనిచేస్తున్నా తగిన గుర్తింపు ఇవ్వలేదన్నారు. ఎన్నికల్లో ఆర్థికంగా తమ తండ్రి నష్టపోయినా, మూడు సార్లు ఓడిపోయిన వారికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారని తెలిపారు. 2009 లో రాజశేఖర్ రెడ్డి హవాను తట్టుకుని పార్టీ అభివృద్దిని తమ కుటుంబం గెలిపించిందన్నారు. 2014, 201లో ఓడిపోవ డానికి ఏన్నో కారణాలు ఉన్నాయన్నారు. కనీసం అభ్యర్థి ఎంపికలో కూడా ఆయనకు ఏమాత్రం ప్రాధ్యానత ఇవ్వకుండా ఎంపిక చేశారన్నారు. తమ కుటుంబానికి ఏంతో ప్రాధ్యానత ఇచ్చిందని చెప్పడం సమంజసం కాదన్నారు. తమ సోదరులు తామంతో కలిసి వస్తే సంతోషంగా ఆహ్వానిస్తామన్నారు. వారి వెనుక నడిచేందుకు తమకు ఏమాత్రం అభ్యంతరం లేదన్నారు. తెలుగుదేశం పార్టీని తమ కుటుంబంగా భావించామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. జరగబోవు ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడతారని సుమంత్ రెడ్డి చెప్పారు.

## వైష్ణవీదేవీ సేవలో అఘోరాలు

పుదిపట్ల(చౌడేపల్లి), మార్చి 18 ప్రభాతవార్త : పుదిపట్ల వైష్ణవీదేవీఆలయాన్ని అఘోరాలుసందర్శించారు. సోమవారం మధ్యప్ర దేశ్‌కు చెందిన నలుగురుఆఘోరాలు(సాధువులు)వచ్చారు. ఆలయ నిర్మాణధర్మకర్త వినోద్‌కుమార్‌రెడ్డి, అర్చకురాలు శ్రావణిలు సాదరంగా ఆహ్వానం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. మహాశక్తి స్వరూపమైన వైష్ణవీమాత స్వయంభుగా వెలసినందున మహిమగల దేవతగా వెలుగొందుతుందని అఘోరాలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పంచలింగాల ఆలయాన్ని సందర్శించారు.

## వైభవంగా వెంకన్న ధ్వజారోహణ



పుంగనూరు, మార్చి 18 ప్రభాతవార్త : చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీకళ్యాణ వేంకటరమణస్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా సోమవారం ధ్వజారోహణఘనంగా జరిగింది. తితిదే పర్య వేక్షణాధికారి మునేంద్ర బాబు అధ్వర్యంలో అర్చకులు శ్రీనివాసాచర్లు, శ్రీకాంతాచార్లు ఉదయం ఆలయంలో పూర్ణకుంభహోమం నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేసి, ధ్వజారోహణ చేశారు. సాయంత్రం పెద్దశేషవాహన ఉత్స వం నిర్వ హించారు.

## ఇళ్ల స్థలాల కోసం మహిళల మెరుపు ధర్నా

- డబ్బు తీసుకుని స్థలాలు ఇవ్వలేదు.. తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయింపు

రామకుప్పం, మార్చి 18 ప్రభాతవార్త : అర్హులైన తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రామకుప్పం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం పెద్ద ఎత్తున మహిళలు ధర్నా చేపట్టారు. ఇటీవల జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీలో తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ నిజమైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వక ఉన్నవారికే ఇళ్ల స్థలాలు కేటాయించడం దారుణమన్నారు. కొంతమంది ప్రజాప్రతినిధులు ఇళ్ల స్థలాలు ఇస్తామని డబ్బులు తీసుకుని కూడా తమకు అన్యాయం చేశారని ఆగ్రహించారు. ఈవిషయంగా ప్రజాప్రతినిధులను అడిగినా తగు ఫలితం లేదని వాపోయారు. గడపగడపకు కార్యక్రమంలో గతంలో పాల్గొన్న ఎమ్మెల్సీ భరత్ అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. అయితే మూడు రోజుల క్రితం సుమారు ముప్పైమందికి ఇళ్ల పట్టాలు అందించారని వారిలో అనర్హులే అధికంగా ఉన్నారని పేర్కొన్నారు. తాము ఏళ్ల తరబడి అద్దె ఇళ్లల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నా తమకు అన్యాయం చేయడం దారుణమన్నారు. అధికారులు నిజమైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు.

## చంద్రబాబును కలసిన కుప్పం తెలుగుతమ్ముళ్లు



కుప్పం, మార్చి 18 ప్రభాతవార్త : తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడును తెదేపా రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, కుప్పం మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాస గృహంలో ఆయనను కలసి సత్కరించారు. ఈసందర్భంగా కుప్పంలో తాజా రాజకీయ పరిస్థితుల గురించి చంద్రబాబు వారిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ తరపున చేపడుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా రాష్ట్ర నేత గోపీనాథ్ మాట్లాడుతూ కుప్పంలో ఈసారి లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని చంద్రబాబుకు వివరించారు.

## రైతు పొలాల్లో ఫారం పాండ్‌లు త్రవ్వించాలి

డ్వామా పిడి సివి శ్రీనివాస్ ప్రసాద్



ఏర్పేడు, మార్చి18 ప్రభాతవార్త; రైతులు తమ పొలాల్లోనే ఫారం పాండ్‌లు నిర్మించుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సివి శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని మోదుగులపాళ్యం పంచాయతీలో జరుగుతున్న అమృతసరోవర్ పూడికతీత పనులను ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ రాబోవు వేసవిలో ఎండలు తీవ్రమవుతున్నందు వల్ల ఉదయం 6గంటలకు పని మొదలుపెట్టి కొలతలు ప్రకారం పని చేసి 10గంటల కల్లా పని విడిచిపెట్టాలని, పని వద్ద త్రాగు నీరు, నీడ, గ్రామంలోని ఏఎన్‌యం సహకారంతో ఓఆర్‌స్ ప్యాకెట్లు, ప్రధమ చికిత్స పెట్టె వంటివి పని వద్ద ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిదంగా రైతుల బోర్లు, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం పాండ్ తవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అధనపు కార్యక్రమాధికారి అవిలాల దేవరి, సిడిసిఎల్ ఆర్సి చంద్రశేఖర్‌రాజు, జూనియర్ ఇంజనీర్ పాండజ బాలాజి రావు, బిఎఫ్‌టి వెంకటాద్రి, మేట్ లక్ష్మిప్రసన్న కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## తొట్టంబేడు పంచాయతీలో తెదేపాలో చేరికలు



తొట్టంబేడు, మార్చి 18 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి నుంచి వైకాపాలోకి, వైకాకా నుంచి టిడిపిలోకి వలసలు చోటుచేసుకుంటున్నాయి. ఈనేపధ్యంలో తొట్టంబేడు పంచా యతీకి చెందిన మల్లం శేషాచలంరెడ్డి, తిరుమలరెడ్డి, ఇందురెడ్డిలు బొజ్జల బృందమ్మ సమక్షంలో తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ అటు రాష్ట్రంలోను ఇటు శ్రీకాళహస్తి పట్టణంలోను సంక్షేమ పాలన రావాలంటే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలని అందుకు అందరు సమిష్టిగా కృషిచేసి పార్టీని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాలసరఫరా మాజీ ఛైర్మన్ రావిళ్ళ మునిరాజ నాయుడు, కుమార్ పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో వంచన - కేసు నమోదు

బంగారుపాళ్యం, మార్చి 18 ప్రభాతవార్త: ప్రేమిస్తున్నానని పెళ్ళి చేసుకొని తన అవసరాలు తీరిన అనంతరం ఓ మేజర్ బాలికను ఇంటి నుండి గెంటివేసిన సంఘటన మోతుకుంట గ్రామంలో చోటు చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్ఐ రాజశేఖర్ వెల్లడించిన ప్రకారం పాలేరు పంచాయతీకి చెందిన ఓ మేజర్ బాలికను అదే పంచాయతీ మోతుకుంట గ్రామంకు చెందిన అభిరామ్ ప్రేమ పేరుతో వంచించారు. వీరిద్దరు బంగారుపాళ్యంలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో చదువుతు న్నప్పుడే ప్రేమలో పడ్డారు. నాలుగేళ్ళపాటు వీరిద్దరు పరస్పరం ప్రేమించుకొన్నారు. తనను పెళ్ళి చేసుకోవాలని ఆ మేజర్ బాలిక అభిరామ్‌ను కోరగా తమిళనాడులోని తిరుణ్ణామలై నందు వివాహం చేసుకొన్నారు. అంతకు ముందు ప్రేమ పేరుతో ఇరువురు ఒకటయ్యారు. వివాహం చేసుకొన్న అభిరామ్ తన గ్రామంలోని మోతుకుంట ఇంటికి తీసుకెళ్ళాడు. ఈ ప్రేమ వివాహంపై అభిరామ్ తల్లిదండ్రులు శేఖర్, నాగభూషణమ్మ, సోదరులు కృష్ణ, అనిల్‌లు ససేమిరా అంగీకరించలేదు. మేజర్ బాలిక మెడలో వున్న తాళిబొట్టుతో పాటు కాలిలో వున్న మెట్లను అభిరామ్ కుటుంబసభ్యులు తెంచి వేశారు. అనంతరం ఆ బాలికను శేషాపురంలో వదలిపెట్టారు. ఆ బాలిక ఇంటికి వెళ్ళడానికి భయపడి మదనపల్లిలోని తన స్నేహితురాలి వద్దకు వెళ్ళింది. అక్కడ నుండి అభిరామ్‌కు ఫోన్ చేసి తనకు జరిగిన అన్యాయంపై నిలదీసింది. అయితే అభిరామ్ అతని కుటుంబ సభ్యులు వీరి ప్రేమ వివాహంను ఏ మాత్రం అంగీకరించలేదు. దీంతో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అభిరామ్ కుటుంబ సభ్యులపై మేజర్ బాలిక ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఇఓను సత్కరించిన బోర్డు సభ్యులు



శ్రీకాళహస్తి, మార్చి 18 ప్రభాతవార్త : స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ ఎస్‌వి. నాగేశ్వరరావు, ఆలయ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చిన సందర్భంగా సోమవారం హౌసింగ్‌బోర్డు విశ్రాంత ప్రాజెక్టు డిపార్ట్ మెంట్ సిద్దులగారి ప్రసాద్, ఆలయ బోర్డు సభ్యులు, విశ్రాంత ఈఈ కొండుగారికృష్ణకుమార్, అరుణ మెడికల్స్ అధినేత రాముగుప్తా, మాజీ కౌన్సిలర్ సిద్దులగారి మురళీలు కలసి ఇఓను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు.

## బాలికల ఉన్నత విద్యకు ఊపిరి



నగరి, మార్చి 18 ప్రభాతవార్త: నగరి పట్టణంలోని ఎంఎస్‌ఎంఎస్ జూనియర్ కళాశాలకు 7 పర్మినెంట్ లెక్చర్ పోస్టులు, 3 నాన్ టీచింగ్ పోస్టులు మంజూరయ్యాయి. 16 ఏళ్లుగా కాంట్రాక్టు లెక్చరర్లే నిర్వహిస్తుండడం ఈ కారణంగా వారు కూడా రెగ్యులర్ కాకపోవడంతో కళాశాలను వదిలి వేరే కళాశా లకు వెళ్లేందుకు కూడా లెక్చరర్లు సిద్ధమ య్యారు. అలా జరిగితే విద్యార్థులు ఉండరని 350 మంది విద్యార్థుల భవిష్యత్ అంధకారంలోకి వెళుతుందని ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఇటీవల మంత్రి రోజాకు విన్నవించుకున్నారు. జిల్లా కలెక్టర్ నగరికి విచ్చేసిన సమయంలో ఆయనను కళాశాలకు తీసుకెళ్లిన మంత్రి అక్కడి పరిస్థితిని ఆయన అర్థం చేసుకునేలా చేశారు. అలాగే కమిషనర్ ఆఫ్ ఇంటర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఫలితంగా జిల్లాలో అదనంగా అధ్యాపక పోస్టులు ఉన్న కళాశాలల నుంచి 7 పర్మినెంట్ అధ్యాపకు పోస్టులను నగరి బాలికల జూనియర్ కళాశాలకు కేటాయించడంతో పాటు టైపిస్టు, రికార్డు అసిస్టెంట్, అటెండర్‌పోస్టులను కూడా కేటాయించారు. ఈ మేరకు ఈ నెల 16 తేదీ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ నుంచి కళాశాలకు ఉత్తర్వులు అందాయి. 350 మంది విద్యార్థుల భవిష్యత్‌కు బాట వేశారని, ఇంతటి కృషి చేసిన మంత్రికి కళాశాల తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## సిమెంటిషియస్ మెటీరియల్స్‌పై హై ఎండ్ వర్క్‌షాప్



ఏర్పేడు, మార్చి18 ప్రభాతవార్త; ఐఐటి తిరుపతి సివిల్ అండ్ ఎన్వి రాన్‌మెంటల్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ సిమెంటిషియస్ మెటీరియల్స్ క్యారెక్టరైజేషన్ మరియు లాబొరేటరీ టెస్టింగ్‌పై హై ఎండ్ వర్క్‌షాప్‌ని కాన్పూర్ ఐఐటి ప్రొఫెసర్ సుధీర్ మిశ్రా, తిరుపతి ఐఐటి ప్రొఫెసర్లు సురేష్ జైన్, అనిల్ కుమార్ డిపార్టమెంట్‌కు సంబంధించిన అంతర్దృష్టితో కూడిన పరిచయంతో ఉత్తమ విదానాలపై సమగ్ర నివేదికను అనురించి సోమవారం విజయవంతంగా ప్రారంభించారు. యాక్సిలరేట్ విజ్ఞాన్ పథకం కింద సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్ స్పాన్సర్ చేసిన ఈప్రతిష్టాత్మక ఈవెంట్ మార్చి18 నుంచి24 వరకు జరుగుతుందన్నారు. పేస్ట్, మోర్టార్ మరియు కాంక్రీట్‌తో సహా సిమెంటియస్ సిస్టమ్‌లను పరిశీలించిన కాన్పూర్ ఐఐటి ప్రొఫెసర్ సుధీర్ మిశ్రా మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్‌లో ఐఐటిలు యన్‌ఐటిలు ఇతర ప్రముఖ సంస్థల నుంచి సుమారు 50మంది పాల్గొనున్నారని తెలిపారు. డాక్టర్లు ప్రసన్న కుమార్ బెహరా, రాహుల్ మాట్లాడుతూ సుసంపన్నమైన అనుభవాన్ని సమన్వయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. వారం పొడవునా వివిద ఐఐటిలకు చెందిన విశిష్ట ప్రొపెసర్ల ప్రసంగం ద్వారా ఈరంగంలోని వారి ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడానికి రూపొందించిన ల్యాబ్ మరియు ప్రాక్టీస్ సెషన్‌లలో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అశోకరాజు మాతృమూర్తికి నివాళులర్పించిన గాలి భానుప్రకాష్



విజయపురం, మార్చి 18 ప్రభాతవార్త: సిద్దార్థసంస్థల అధినేత కొండూరు అశోకరాజు మాతృమూర్తి నరసమ్మ మృతదేహానికి నగరి తెలుగుదేశం అభ్యర్థి గాలి భానుప్రకాష్ సోమవారం పూల మాల వేసి నివాళులర్పి ంచారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. టీడీపీ నాయకులు ధనంజయ యాదవ్, రమేష్‌రాజు, బాబు యాదవ్, బాలసుబ్రహ్మణ్యం రాజు, సుధాకర్‌రాజు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.